

# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

రాజకీయ దురుద్దేశంతోనే నాపై కుట్ర చేసి జైలుకు పంపింది వైసీపీ ప్రభుత్వం. ఎన్నికల్లో లబ్ధి కోసమే ఇలాంటి పనులు చేస్తున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే నేను చేసిన నేరమా? లక్షలాది మంది యువతకు నైపుణ్యం మెరుగు పరిచేలా కృషి చేశా. న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది. నిర్దోషిగా బయటకు వస్తాను. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

చంద్రబాబు అక్రమ అరెస్టుపై పార్లమెంట్‌లో గళమెత్తండి
పార్టీ ఎంపీలకు లోకేష్ దిశా నిర్దేశం 3

స్కిల్ కేసు మొత్తం బూటకం: జీవీ రెడ్డి 6

బాబుకు సంఘీభావంగా హైదరాబాద్,బెంగుకూరుల్లో నిరసనలు 8,9

### నీ బాబే మా బాబుని ఏమీ చేయలేకపోయాడు..

# ఇక నువ్వెంత!



- జగన్‌పై విరుచుకుపడ్డ లోకేష్
- స్కిల్ కేసులో ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఆధారం చూపించగలవా
- చంచల్‌గూడలో నీ ములాఖత్‌లు మరిచిపోయి ఇప్పుడు పంచ్ డైలాగులు
- సొంత బాబాయ్‌పై గొడ్డలిపోటు వేసిన నీకు వెన్నుపోటు అనే అర్హత ఎక్కడిది
- చంద్రబాబుది స్కిల్ డెవలప్‌మెంట్ పాలసీ.. నీది కిల్ డెవలప్‌మెంట్ పాలసీ

2

### జగన్‌రెడ్డి

# పచ్చి అబద్ధాలకోరు...

- ఆయన నోటి నుంచి అసత్యాలు తప్ప నిజాలు రావన్న అచ్చెన్న
- ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు సంతకం పెట్టడం తప్పా?
- క్యాబినెట్ నిర్ణయాల అమలులో లోపాలకు ముఖ్యమంత్రి, మంత్రులు బాధ్యత వహిస్తారా?
- స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు వాస్తవాలపై లోకేష్ ఛాలెంజ్‌కు జగన్‌రెడ్డి సిద్ధమా?



5

### పేదల పక్షపాతి ముఖ్యమంత్రి

# అసలు రూపం!




- జగన్ భవంతి పక్కన బడుగుల ఇళ్లు ఉండొద్దు
- వారంలో ఖాళీ చేయాలని వెయ్యి మందికి నోటీసులు
- ఖాళీ చేయకుంటే తొలగిస్తామని హెచ్చరిక
- భద్రతా కారణాలంటూ అధికారుల వివరణ

3

# అభివృద్ధి చేయడం నేరమా?

- ఇలాంటి పరిస్థితి ఊహించలేదు
- న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది
- చంద్రబాబు నిర్దోషిగా బయటకొస్తారు.. తిరిగి సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేసిన నారా బ్రాహ్మణి
- చంద్రన్నకు మద్దతుగా కదంతొక్కిన రాజమండ్రి ప్రజలు
- కొవ్వొత్తుల ర్యాలీకి భారీగా తరలివచ్చిన మహిళలు

2





గుంటూరులో నారా కుటుంబానికి అండగా కదిలిన నారీ శక్తి



బాబుకు అండగా... భువనమ్మకు తోడుగా ఉరకలేసిన గోదారమ్మ మహిళలు

చైతన్యరథం

# అభివృద్ధి చేయడం నేరమా?



రాజమహేంద్రవరం: రాజకీయ దురుద్దేశంతోనే టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమ కేసులో అరెస్ట్ చేసి జైలుకు పంపారని ఆయన కోడలు నారా బ్రాహ్మణి ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శనివారం సాయంత్రం నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరితో పాటు బ్రాహ్మణి కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భారీగా ప్రజలు తరలివచ్చారు. సేవ్ డెమొక్రసీ, సేవ్ ఏపీ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. రాజమహేంద్రవరం తిలక్ రోడ్డులోని సాయిబాబా ఆలయం నుండి శ్యామలానగర్ రామాలయం జంక్షన్ వరకు నిర్వహించిన ప్రదర్శనకు నగరం నలుమూలల నుంచి వేలాది మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. నగరానికి చెందిన మహిళలు, ప్రముఖులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున హాజరై చంద్రబాబునాయుడుకు సంఘీభావం తెలిపారు. చంద్రబాబునాయుడు తక్షణం విడుదల చేయాలంటూ నినాదాలతో నగర వీధులు హోరెత్తాయి. ర్యాలీ అనంతరం శ్యామలానగర్ రామాలయం వద్ద నారా బ్రాహ్మణి విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్నికల్లో లబ్ధికోసమే ఇలాంటి పనులు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు, లోకేశ్‌కు ప్రజల నుంచి వస్తున్న మద్దతు చూసి ఓర్వలేకే ఇదంతా చేస్తున్నారని విమర్శించారు. లోకేష్ యువగళం పాదయాత్రకు యువత పెద్దఎత్తున స్పందన రావడం కూడా ప్రభుత్వ కక్షసాధింపునకు ఒక కారణం. లోకేష్ ను కూడా నేడో రేపో అరెస్టు చేయాలని చూస్తున్నారు. చంద్రబాబు రిమాండ్ రిపోర్ట్ ను దేవాన్ష్ చదివినా చంద్రబాబు అరెస్టుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేవని చెబుతాడు. భారతదేశ చరిత్రలో ప్రజాస్వామ్యానికి ఇది చీకటి దశ అని అన్నారు. 42 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న విజనరీ నేత నారా చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. ఐటీని అభివృద్ధి చేసి తెలుగు యువతకే కాదు, ఇతర ప్రాంతాల యువతీయువకులకు కూడా అవకాశాలు వచ్చేలా చేసిన నేత చంద్రబాబు అని బ్రాహ్మణి కొనియాడారు. కుటుంబాన్ని కూడా వదిలేసి రాత్రింబవళ్లు ప్రజల కోసం కష్టపడిన నేత చంద్రబాబు అని వెల్లడించారు. అంతటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన నారా చంద్రబాబునాయుడుని ఎలాంటి అధారాలు లేకుండా అన్యాయంగా అరెస్ట్ చేశారని, దీన్ని తాను ఖండిస్తున్నానని బ్రాహ్మణి స్పష్టం చేశారు. ఆయన కుటుంబ సభ్యురాలిగా కాకుండా, ఒక యువతిగా ఎంతో బాధపడుతున్నానని తెలిపారు. ఎంతో సీనియర్ నేత అయిన చంద్రబాబుకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే, ఏపీలో సామాన్యులు ఎలా బతకగలుగుతారు? అని ఆక్రోశించారు. యువతకు నైపుణ్యాలు ఎలా లభిస్తాయి, ఉద్యోగాలు ఎలా వస్తాయి? అని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు చేసిన తప్పేంటి? ఆయన అభివృద్ధి చేశారు. సంక్షేమాన్ని అందించారు. లక్షలాదిమంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇప్పించారు. పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చేలా బాటలు పరిచారు. అభివృద్ధి చేయడం, సంక్షేమం అందించడం, ఇన్ని ఉద్యోగాలు అందించడం నేరమా? ప్రస్తుత ప్రభుత్వ పాలనలో యువతకు ఉద్యోగాలు లభించడంలేదు. యువతను గంజాయి, మద్యానికి బానిసలుగా మార్చుతున్నారు. వారి భవిష్యత్తును ఇలా నాశనం చేయడం చూస్తుంటే నాకెంతో బాధగా ఉంది. ప్రస్తుతం చంద్రబాబు ఇక్కడే రాజమండ్రిలో జైలులో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మద్దతు ఇచ్చేందుకు ఇంత మంది కదిలి వచ్చారంటే అదీ చంద్రబాబు గొప్పదనం. ఇవాళ అన్ని వర్గాల వారు చంద్రబాబుకు బాహాటంగా మద్దతు ఇస్తున్నారు. నేడు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నవారిలో అత్యధికులు మహిళలే. వారిలో చాలామంది ఇంటిపట్టున ఉండే గృహిణులే. దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ చంద్రబాబు అరెస్ట్ కు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్నారు. వారందరికీ నేను కృతజ్ఞతలు




తెలుపుకుంటున్నాను. మరోవైపు, జాతీయస్థాయిలో నేతలు, వివిధ రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీల నేతలు ఏపీలో జరుగుతున్న పరిణామాలను ఖండిస్తున్నారు. చంద్రబాబుకు హృదయపూర్వక మద్దతు ప్రకటిస్తున్నారు. నాకు మన దేశంలోని న్యాయవ్యవస్థలపై గట్టి నమ్మకం ఉంది. వారం రోజుల్లో చంద్రబాబు తప్పకుండా నిర్దోషిగా విడుదలవుతారు. ఏపీలో తిరిగి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని మరోస్థాయికి తీసుకెళతారు అంటూ బ్రాహ్మణి ధీమా వ్యక్తం చేశారు. కాగా, చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో మీ కుటుంబ సభ్యులందరూ చెల్లాచెదురైనట్టున్నారు అని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా, బ్రాహ్మణి తీవ్రంగా స్పందించారు. "ఎవరు చెప్పారండీ... నేను పుట్టి పెరిగిన టీడీపీ కుటుంబ సభ్యులందరూ ఇక్కడే ఉన్నారు. వీళ్లందరూ ఎవరు? మా కోసం కదలి వచ్చారు... రాష్ట్ర స్థాయిలో, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మాకు మద్దతు ఇస్తున్నారు. ఇంత పెద్ద కుటుంబం మా వెంట ఉంటే మేం ఒంటరివాళ్లం ఎలా అవుతామండీ" అంటూ ఆ విలేకరి అడిగిన ప్రశ్నకు దీటుగా జవాబిచ్చారు. ఇక, నారా కుటుంబ సభ్యులు తలో చోట ఉండాల్సిన ఈ పరిస్థితులపై మీరెలా స్పందిస్తారు అంటూ మరో విలేకరి నొప్పించకుండా, తెలివిగా నారా బ్రాహ్మణిని అడిగారు. చంద్రబాబు జైల్లో ఉన్నారు, మీరు రాజమండ్రిలో ఉన్నారు, మీ భర్త లోకేశ్ ఢిల్లీలో ఉన్నారు, మీ బిడ్డ దేవాన్ష్ హైదరాబాదులో ఉన్నారు... ఈ పరిస్థితిపై మీరేమంటారు అని ఆ విలేకరి ప్రశ్నించారు. దీనిపై బ్రాహ్మణి స్పందించారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని తాము ఊహించలేదని తెలిపారు. ఎంతో హుందాగా ఉండే మా అత్తయ్య భువనేశ్వరి కూడా ఇవాళ బయటికి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఆమె ఏనాడూ రాజకీయాల్లో జోక్యం చేసుకున్నది లేదని వివరించారు. చంద్రబాబును రిమాండ్‌కు తరలించినప్పటి నుంచి ఆమె రాజమండ్రిలోనే ఉన్నారు... నేను విజయవాడ-రాజమండ్రి మధ్య ప్రయాణాలు చేస్తున్నాను... లోకేశ్ ఢిల్లీలో ఉన్నాడు... దేవాన్ష్ హైదరాబాదులో ఒంటరిగా ఉంటూ స్కూలుకు వెళుతున్నాడు... ఇదేం న్యాయమండీ... అభివృద్ధి చేసినందుకా మాకీ పరిస్థితి? అని బ్రాహ్మణి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ బెంజ్ సర్కిల్, గుంటూరు, నేడు రాజమండ్రిలో చంద్రబాబుకు మద్దతుగా నిలిచిన మహిళలను పోలీసులు అనేక ఇబ్బందులు పెట్టారు. రోడ్డు మీదకు వచ్చి చంద్రబాబుకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. మీడియాతో మాట్లాడిన అనంతరం శ్యామలాపురం రామాలయం జంక్షన్ వద్దనున్న సీతారాములవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి ర్యాలీని ముగించారు. కార్యక్రమంలో మాజీమంత్రి గోరంట్ల బుచ్చయ్యచౌదరి, గన్ని కృష్ణ, ఆదిరెడ్డి వాసు, ఆదిరెడ్డి అప్పారావు, రాజమహేంద్రవరం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

---

## నీ బాబే మా బాబుని ఏమీ చేయలేకపోయాడు..

# ఇక నువ్వెంత!

న్యూఢిల్లీ: చంద్రబాబు అరెస్ట్, తదనంతర పరిణామాల నేపథ్యంలో ఢిల్లీ పర్యటనకు వెళ్లిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్.. ఏపీ సీఎం జగన్ ను విమర్శిస్తూ శనివారం తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. 42 వేల కోట్ల రూపాయల ప్రజాధనం దోచేసి 38 కేసుల్లో ఏ1 గా ఉండి చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టి, అక్రమంగా అరెస్టు చేయించిన సిగ్గులేని జన్మ నీది అంటూ మండిపడ్డారు. ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అనే ఉర్దూ సామెత లెక్క ఉంది గజదొంగ జగన్ తీరు. మహా ముదురైన దొంగ, మంచోడైన పోలీసుని తరిమినట్టుంది. 42 వేల కోట్ల ప్రజాధనం దోచేసి 38 కేసుల్లో ఏ1 గా ఉండి.. అవినీతి మరక లేని చంద్రబాబు పై తప్పుడు కేసు పెట్టి కక్షతో అక్రమ అరెస్టుచేయించిన సిగ్గులేని జన్మ నీది. ములాఖత్-మిలాఖత్ అంటూ పంచ్ డైలాగులు కొడుతున్నావు. చంచల్ గూడలో నీ ములాఖత్ లు మరిచిపోయినట్టున్నావు. 2019 ఎన్నికల్లో టీడీపీని ఓడించడానికి తెరవెనుక అయిన మిలాఖత్‌లు నీకు గుర్తులేకపోవచ్చు. అవినీతిపరుడైనవాడు నీతిమంతులకి అవినీతిని అంటకట్టడం ఒక మానసిక రుగ్మత. దీనినే మెగాలోమానియా డిజార్డర్ అంటారు. చంద్రబాబుని అరెస్టు చేయించేందుకు లండన్‌లో దాక్కున్న పదిరోజులలో నీ ఈ మానసిక రుగ్మతకి వైద్యం చేయించుకోవాల్సింది గజదొంగ జగన్! అవినీతి కి బ్రాండ్ అంబాసిడర్ అయిన నువ్వా నీతి కబుర్లు చెప్పేది? సొంత బాబాయ్‌పై గొడ్డలి వేటు వేసిన నువ్వు వెన్నుపోటు అనే పదం ఉచ్ఛరించడానికి అనర్హుడివి. చట్టం అందరికీ సమానమే అయితే నువ్వు చేసిన దొంగతనాలు, దోపిడీలపై కోర్టుల విచారణకి పదేళ్లుగా ఎందుకు హాజరు కావడంలేదో ప్రజలకి చెప్పాలి. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎంతో నిబద్ధతగా బతికిన చంద్రబాబుని జైలులో అక్రమంగా బంధించాననుకుంటున్నావు. నీ బాబే, మా బాబుని ఏం చేయలేకపోయాడు.. 38 కేసుల్లో నిందితుడివి నువ్వెంత? ఐటీని అభివృద్ధి చేసి, పరిశ్రమలు రప్పించి లక్షలాది మంది యువతకి ఉపాధి కల్పించిన చంద్రబాబుది స్కిల్ డెవలప్‌మెంట్ పాలసీ. అధికారానికి అడ్డం వచ్చినా, నీ అవినీతిని ప్రశ్నించినా సొంత బాబాయ్ నుంచి దళితులైన డాక్టర్ సుధాకర్, ఓం ప్రతాప్, డాక్టర్ అచ్చెన్నలాంటి వందలమందిని అంతమొందించిన కిల్ డెవలప్‌మెంట్ పాలసీ నీది. అవినీతిపై అధారాలుంటే కోర్టులో కౌంటర్ వేయలేదేం గజదొంగ జగన్. రూపాయి అవినీతి జరగలేదని మేము అన్ని ఆధారాలు ఇచ్చాం. రూపాయి అవినీతి జరిగిందని చూపించే ఒక్క అధారమైనా నీ దగ్గర ఉందా? సొంత బాబాయ్‌ని చంపేశావు, తల్లిని తరిమేశావు, చెల్లిని బెదిరించావు..ప్రజల సొమ్ము అడ్డంగా దోచేశావు. సొంత ఇంట్లో వాళ్లకి బిడ్డ కాలేని.. జనం ధన, మాన, ప్రాణాలు తీస్తున్న గజదొంగ జగన్ ఊరందరికీ బిడ్డ ఎలా అవుతాడని లోకేష్ దుయ్యబట్టారు.

# పేదల పక్షపాత ముఖ్యమంత్రి అసలు రూపం!

అమరావతి: వేదిక ఏదైనా, సందర్భం ఏదైనా సరే.. తాను పేదల పక్షపాతినని పదేపదే చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్ రెడ్డిలోని పెత్తందారీ మనస్తత్వం మరోసారి బయట పడింది. తాను పేదల కోసం కష్ట పడుతుంటే, వాళ్లకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనుకుంటుంటే ప్రతిపక్షాలు అడుగడుగునా అడ్డు తగులుతున్నాయంటూ వేదికపై నుంచి దీర్ఘాలు తీసి మరీ చెప్పే ముఖ్యమంత్రి నేడు అదే పేదల ఇళ్లు నిర్దాక్షిణ్యంగా తొలగించేందుకు సిద్ధమయ్యాడు.

జగన్‌రెడ్డి నివాసం సమీపంలో ఉండటమే ఆ పేదలు చేసుకున్న పాపం. తన భవంతి సమీపంలో పేదల ఇళ్లు ఉండటం సహించలేని పేదల పక్షపాతిగా చెప్పుకునే ఈ ముఖ్యమంత్రి వాళ్లని ఉన్న ఫళంగా ఇళ్లు ఖాళీ చేసి వెళ్లమంటున్నాడు. వాళ్లేమైనా కొత్తగా అక్కడ ఇళ్లు నిర్మించుకున్నారా అంటే.. మూడు, నాలుగు దశాబ్దాలుగా అక్కడే ఉంటున్నారు. జగన్ రెడ్డే అక్కడ కొత్తగా భారీ భవంతి నిర్మించుకున్నాడు. తన నివాసం దగ్గర్లో పేదల ఇళ్లు ఉండటాన్ని ఏ మాత్రం సహించలేని జగన్ రెడ్డి భద్రతా కారణాలు చూపించి గతంలో కొన్ని వందల ఇళ్లు కూల్చేసి బాధితులను అక్కడి నుంచి తరిమేశాడు. ఇప్పుడు తాజాగా మరో వెయ్యి మందిని ఇళ్లు ఖాళీ చేసి వెళ్లాలని తాఖీదులు జారీ చేశాడు. గుంటూరు జిల్లా మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో ముఖ్యమంత్రి జగన్ నివాసానికి సమీపంలో ఉన్న పేదలకు అధికారులు నోటీసులు జారీ చేశారు.

వారంలోగా ఇళ్లు ఖాళీ చేసి వెళ్లాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కాలువకట్ట వెంబడి ఉన్న వెయ్యి మంది ఇళ్ల యజమానులకు నోటీసులు ఇచ్చారు. ఇళ్లు ఖాళీ చేయకుంటే తామే తొలగిస్తామని హెచ్చరించారు. దీంతో అమరారెడ్డి నగర్, మదర్‌థెరీసా కాలనీ వాసులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. 30..40 ఏళ్ల నుంచి తాము ఇక్కడే ఉంటున్నామని, ఇప్పుడు ఇళ్లు ఖాళీ చేయమంటే ఎలా అని బాధితులు వాపోతున్నారు. ముఖ్యమంత్రి భద్రత విషయంలో ఇబ్బందులొస్తాయని కారణంతో ఇళ్లు ఖాళీ చేయాలని ఏడాది క్రితం అధికారులు కాలనీ వాసులకు సూచించటంతో తమకు ప్రత్యామ్నాయం చూపిస్తే ఖాళీ చేస్తామని చెప్పారు. వారందరికీ ఇటీవల అమరావతిలో సెంటు స్థలం కేటాయించారు. ప్రస్తుతం అమరావతిలో పేదల ఇళ్ల నిర్మాణ పనులు కోర్టు ఆదేశాలతో నిలిచిపోయాయి. ఈ క్రమంలో వార్డు సచివాలయ వాలంటీర్లు ...కాలనీ వాసులకు వారంలో ఇళ్లు ఖాళీ చేయాలంటూ నోటీసులు అందజేశారు.

# చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై పార్లమెంట్‌లో గళమెత్తండి

◆ పార్టీ ఎంపీలకు లోకేష్ దిశా నిర్దేశం

◆ కేంద్రం జోక్యం చేసుకోవాలన్న ఎంపీలు



న్యూఢిల్లీ: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్ట్‌పై పార్లమెంట్‌లో గళమెత్తా లని పార్టీ ఎంపీలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 18 నుండి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో లోకేశ్ అధ్వర్యంలో ఢిల్లీలో ఎంపీ గల్లా జయదేవ్ నివాసంలో శనివారం టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకపోయినా చంద్రబాబును అరెస్ట్ చేశారన్న విషయాన్ని పార్లమెంటులో బలంగా వినిపించాలని ఎంపీలకు స్పష్టం చేశారు.

ఏపీలో నెలకొన్న పరి స్థితులను ఉభయసభల దృష్టికి తీసుకెళ్లేలా టీడీపీ ఎంపీల కార్యాచరణ ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో పార్లమెంటరీ పార్టీ నాయకుడు గల్లా జయదేవ్, రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్, విజయవాడ ఎంపీ కేశినేని నాని, లోక్‌సభలో ఫ్లోర్ లీడర్ కింజరాపు రామ్మోహన్నా యుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు కంభంపాటి రామ్మోహన్ రావు పాల్గొన్నారు. అనంతరం టీడీపీ ఎంపీలు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి అనుసరిస్తున్న కక్షపూరిత రాజకీయాలు, చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుపై పార్లమెంటులో ప్రత్యేకంగా ప్రస్తావించనున్నట్లు పేర్కొన్నారు.

రాజకీయ కక్షతోనే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి వేధిస్తున్నట్లు ఎంపీలు తెలిపారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనపై జోక్యం చేసుకుని రాజకీయ కక్ష సాధింపులను, అరెస్టులను అడ్డుకోవాలన్నారు. అక్రమ కేసులు, అరెస్టుల విషయంలో కేంద్రం జోక్యం చేసుకోకుంటే రాష్ట్రంలోని ప్రజల భద్రత ప్రశ్నార్థకం అవుతుందని, జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేస్తారని అన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్ర అభివృద్ధిని పక్కన పెట్టి అక్రమ అరెస్టులు, కక్షలే ధ్యేయంగా పాలిస్తున్నారు. ముఖ్యమంత్రి కక్షలనే నమ్ముకున్నారని, కేంద్రం జోక్యం చేసుకుని ఈ ప్రభుత్వ అరాచకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఇదే సమయంలో పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బిల్లులపై అధ్యయనం చేసి విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

# కోడెలకు నివాళి

అమరావతి: టీడీపీ కేంద్ర కార్యాలయంలో శాసనసభ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు నాలుగో వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కోడెల శివప్రసాదరావు చిత్రపటానికి పార్టీ నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, మాజీ మంత్రి పీతల సుజాత, శాసనమండలి సభ్యుడు పరుచూరి అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, జాతీయ అధికార ప్రతినిధులు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, జీవీ రెడ్డి పార్టీ, నాయకులు దరపనేని నరేంద్రబాబు, బుచ్చి రాంప్రసాద్, హసన్ భాష, కోదూరు అఖిల్, గంటా గౌతం తదితరులు పాల్గొన్నారు.






# ఢిల్లీ పెద్దలకు తెలిసే చంద్రబాబు అక్రమ అరెస్ట్

## సంచలన వ్యాఖ్యలు చేసిన టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజు



విజయనగరం (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై పార్టీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... చంద్రబాబు అక్రమ అరెస్ట్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసే జరిగిందని చెప్పారు. జగన్ జైల్లో పెట్టినప్పుడు సాక్ష్యాల కోసం వెతకలేదన్నారు. అన్ని ఆధారాలు న్యాయస్థానానికి దొరికిన తర్వా జగన్ ఒక దొంగ అని 16 మాసాలు జైల్లో పెట్టారని చెప్పారు. ఏ ఆధారాలు లేకుండానే చంద్రబాబుని జైల్లో బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన టీడీపీ నేతలను కూడా జైల్లో పెట్టించాలని జగన్ చూస్తున్నారని అశోక్ గజపతిరాజు మండిపడ్డారు. ఎటువంటి ఆధారాలు లేని ఈ కేసునుంచి చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారని, ఎవరెన్ని చెప్పినా 2024 ఎన్నికల్లో టీడీపీ గెలవడం ఖాయమన్నారు. సైకోపాలన పోయి సైకిల్ పాలన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అశోక్ గజపతిరాజు స్పష్టం చేశారు.






# రిపబ్లిక్ టీవీ చర్చలో దుమ్మురేపిన లోకేశ్

## నేషనల్ మీడియాలో మార్మోగుతున్న యువనేత పేరు

న్యూఢిల్లీ: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేరు నేషనల్ మీడియాలో మార్మోగిపోతోంది. స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో బహిరంగ చర్చకు తాను సిద్ధమని యువనేత లోకేశ్ స్పష్టం చేశారు. శుక్రవారం రాత్రి రిపబ్లిక్ టీవీలో స్కిల్ డెవలప్‌మెంట్ కేసు వివరాలపై ఆ ఛానల్ ఎడిటర్ ఇన్ చీఫ్ అర్నాబ్ గోస్వామితో లోకేష్ చర్చించిన తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. సాధారణంగా అర్నాబ్‌తో డిబేట్ అంటే రాజకీయ నేతలు ముందుకు రారు. ఎందుకంటే ఆయన కఠినమైన, విచిత్రమైన ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేస్తుంటారు. అందుకే ఆయనతో లైవ్‌డిబేట్ అంటే వెనకడుగు వేస్తారు. ఇటీవల జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో చంద్రబాబుకు సీమెన్స్ సంస్థ ముడుపులు ఇచ్చినట్లు ఆధారాలు ఉన్నాయా అని నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డిని అర్నాబ్ గోస్వామి అడగ్గా.. ఆయన నీళ్లు నమిలారు. అది సీఐడీ విచారిస్తోందని.. అందుకోసమే చంద్రబాబును అదుపులోకి తీసుకుందని బుకాయింపు సమాధానం చెప్పారు. కానీ చంద్రబాబు అక్రమ అరెస్టుపై నారా లోకేష్ ఎంతో ధైర్యం చేసి అర్నాబ్‌తో చర్చలో పాల్గొన్నారు. అంతేకాకుండా ఆయన అడిగిన ప్రశ్నలకు దుమ్మురేపేలా సమాధానాలు ఇచ్చారు. ఏపీ సీఎం జగన్‌కు సవాల్ కూడా విసిరారు. ఏపీలో ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీపై అధికార పార్టీ వైసీపీ తప్పుడు కేసులు బనాయిస్తోందని అర్నాబ్‌తో చర్చలో లోకేష్ స్పష్టం చేశారు. చట్టాలను.. వ్యవస్థల్ని దుర్వినియోగం చేస్తే సివిల్ వార్ వస్తుందని.. దానికి తాము సిద్ధంగా ఉన్నామని బహిరంగంగానే చెప్పారు. చంద్రబాబు ఎలాంటి అవినీతి చేయలేదని చెప్పడానికి తమ దగ్గర డాక్యుమెంటరీ సాక్ష్యాలు ఉన్నాయని చెప్పారు. జగన్ ముఖాముఖీ చర్చ ఏర్పాటు చేస్తే ఆయన చేసిన అవినీతిని నిరూపిస్తానని సవాల్ విసిరారు. ఆర్థిక శాఖ అధికారులు రాసిన ఫైల్ నోటింగ్స్‌ను పట్టించుకోకుండా, టెండర్లు లేకుండా ఈ ప్రాజెక్టు అప్పగించారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్న అంశాలను లోకేశ్ తోసిపుచ్చారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు, మంత్రివర్గ ఆమోదం, తదితర అంశాలపై ముఖాముఖీలో ప్రశ్నలకు ఆయన సమాధానాలివీ..

### ఏపీ కంటే ముందు 7 రాష్ట్రాల్లో అమలు

ఈ ప్రాజెక్టు ఏపీలోనే తొలిసారి ఏర్పాటు కాలేదు. ఆంధ్రప్రదేశ్ కంటే ముందు గుజరాత్ సహా ఏడు రాష్ట్రాలు అమలు చేశాయి. కంపెనీలు నాలెడ్జ్ రూపంలో 90 శాతం వాటా అందించే ప్రాజెక్టు ఇదివరకు ఎప్పుడూ లేదు. వారు అందించిన సాఫ్ట్వేర్. ఇతర పరికరాల విలువను కేంద్ర ఎంఎస్ఎంఈ శాఖ పరిధిలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సీఐటీడీ) మదింపి, ఆ ప్రాజెక్టుకు అంత విలువ ఉందని చెప్పింది. అందుకు సంబంధించిన లెటర్ కూడా ఉంది.

### చంద్రబాబు ఏకపక్ష నిర్ణయం తీసుకోలేదు.

చంద్రబాబునాయుడు ఈ ప్రాజెక్టుపై ఏకపక్ష నిర్ణయమేమీ తీసుకోలేదు. గుజరాత్లో ఎలా అమలవుతుందో అధ్యయనం చేసి రమ్మని తొలుత కార్యదర్శి స్థాయి అధికారుల బృందాన్ని పంపారు. వారు అక్కడ పరిశీలించి, ప్రాజెక్టు బాగా నడుస్తోందని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. అందుకు సంబంధించిన పత్రాలన్నీ నా దగ్గర ఉన్నాయి. ప్రభుత్వం తొందరపాటుతో డబ్బులు విడుదల చేసిందన్న ఆరోపణ పూర్తి అబద్ధం. గుజరాత్ వెళ్లి వచ్చిన అధికారుల బృందం పీడీ ఖాతాలో ఉన్న రూ.271కోట్లను తక్షణం విడుదల చేయాలని చెప్పింది. ఆ మేరకే నిధులు విడుదలయ్యాయి.

### మంత్రివర్గ ఆమోదం లేదనడం..

స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు కేబినెట్ అనుమతి లేదని చెప్పడం అబద్ధం. దానికి 2015 ఫిబ్రవరి 16న రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. డబ్బు విడుదల చేయాలని అధికారులు నివేదిక ఇచ్చినందునే ముఖ్యమంత్రి అందుకు సమ్మతించారు. జర్మనీకి చెందిన సీమెన్స్ సంస్థ అమలు చేసింది. సీమెన్స్ సంస్థను ఇందులో కొనసాగించడానికి వీలుగా డబ్బులు విడుదల చేయాలని అప్పటి కార్యదర్శి చెప్పిన విషయం అధికారుల బృందం సమర్పించిన నివేదికలో ఉంది.

### ఇతర రాష్ట్రాల్లోనూ వారే భాగస్వాములు

ఆంధ్రప్రదేశ్ కుదుర్చుకున్న ఎంఓయూ నమూనానే చాలా రాష్ట్రాలు అమలు చేశాయి. ఆ రాష్ట్రాల్లోనూ సీమెన్స్.. డిజైన్ టెక్ సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయన్న విషయాన్ని గుర్తించాలి.

### స్కిల్ డెవలప్మెంట్‌లో ఏపీకి అగ్రస్థానం

ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో 2.13 లక్షల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. వారిలో 80వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఉద్యోగార్హత ఉన్న మానవ వనరులున్న రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నివేదికలో 2016లో ఆంధ్రప్రదేశ్ తొలిస్థానాన్ని ఆక్రమించింది. 2017లో రెండో స్థానంలో, 2018, 2019లోనూ ప్రథమ స్థానంలో నిలిచింది. గత ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంటు ప్రయత్నిస్తే ఆ క్రెడిట్‌ను ప్రస్తుత ముఖ్యమంత్రి తీసుకోవడం దురదృష్టకరం.



### వేగంగా పని చేయడమూ తప్పేనా?

సీమెన్స్,డిజైన్‌టెక్ సంస్థలు చంద్రబాబును కలిసి ప్రజెంటేషన్ ఇచ్చిన 19 రోజుల్లో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారంటున్నారు. ప్రభుత్వం ప్రజల కోసం వేగంగా, సమర్థంగా పని చేయడం కూడా తప్పేనా? ఇందులో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న సీఐడీ అధికారులు ఇంత వరకూ మనీ ట్రయల్‌ను ఎందుకు కనిపెట్టలేకపోయారు? వైకాపా ప్రభుత్వ కోరిక మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇప్పటికే ఈ కేసును విచారించింది. ఇంత వరకూ ఏ విషయంలోనూ చంద్రబాబును పిలవలేదు. ఈ కేసులో కోర్టు నిందితులు అందరినీ బెయిల్‌పై వదిలిపెట్టింది. ఆయా సంస్థల ఖాతాలన్నీ ఇప్పుడు యథావిధిగా నడుస్తున్నాయి. స్కిల్ డెవలప్మెంట్ కేసు

నమోదై రెండేళ్లయినా ఇంత వరకూ చంద్రబాబుకు ఒక్క నోటీసు కూడా రాలేదు. ఎందుకు మద్దతివ్వలేదో భాజపానే అడగండి స్కిల్ డెవలప్మెంట్ కేసులో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మాకు మద్దతివ్వలేదన్న ప్రశ్న భాజపాను అడగాలి తప్ప తెదేపాను కాదు. భాజపా తరపున మేమెలా సమాధానం ఇవ్వగలుగుతాం?

### పరికరాలు, ఫలితాలు.. అన్నీ అబద్ధాలేనా?

గతంలో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ సీఐటీడీ ఈ ప్రాజెక్టు విలువను మదించి, సర్టిఫికెట్ ఇచ్చింది. ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్లన్నీ ప్రాజెక్టులో భాగమైన పరికరాలను అందుకున్నట్లు కూడా చెప్పింది. ఇప్పటికీ ఆ పరికరాలన్నీ క్షేత్రస్థాయిలో ఉన్నాయి. నేటికీ 2లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ జరుగుతోంది. అంతా అబద్ధమైతే క్షేత్రస్థాయిలో సీమెన్స్ అందించిన పరికరాలు ఎలా ఉంటాయి?

### మా నాన్న సంతకం చూపెట్టండి

ఈ కేసులో మా నాన్న సంతకం చేసిన ఫైల్ చూపెట్టండి. విధాన నిర్ణయానికి ముఖ్యమంత్రిని బాధ్యుడిని చేయలేరు. ఈ ప్రాజెక్టు అమలులో ఎక్కడా ఎలాంటి పొరపాటూ జరగలేదు. ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్న సంస్థకు సంబంధించిన బ్యాంకు స్టేట్మెంట్లన్నింటినీ తెలుగుదేశంపార్టీ విడుదల చేసింది. ఇందులో చంద్రబాబుకు డబ్బు అందినట్లు ఎక్కడుందో చెప్పాలి. ఆ డబ్బు అందినట్లు సీఐడీ ఇప్పటి వరకూ నిరూపించలేక పోయింది. మనీ ట్రయల్ లేకుండానే ఇందులో అవినీతి జరిగిపోయిందని కేసు ఎలా పెడతారు?

### పొత్తుల కోసం రాలేదు.

42 ఏళ్లుగా దేశం కోసం పని చేస్తున్న వ్యక్తి జీవితంపై బురదచల్లడానికి ప్రపంచమంతటికీ తెలిసిన ఓ అవినీతిపరుడు చేస్తున్న కుట్రలను దేశ ప్రజలకు చెప్పడానికే నేను ఇక్కడికొచ్చాను. అంతే తప్ప పొత్తుల కోసం కాదు.

### జగన్ అవినీతికి లెక్కలున్నాయి..

జగన్ అవినీతి కేసుల్లో డబ్బు ఆయనకు చెందిన జగతి పబ్లికేషన్స్, ఇందిరా టెలివిజన్, సండూర్ పవర్ ప్లాంట్లకు చేరినట్లు తేలింది. ఇక్కడ మాత్రం చంద్ర బాబుకు డబ్బు చేరిందని కనుక్కోవాల్సి ఉందని చెబుతున్నారు.

### ఏ తప్పు చేయలేదు కాబట్టి న్యాయం మా పక్షానే

నా తండ్రిని దీర్ఘకాలం జైల్లో పెట్టడానికి అంగీకరించేది లేదు. దీనిపై న్యాయ పోరాటం చేస్తాం. చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదు కాబట్టి న్యాయం దక్కుతుందని నమ్మకంతో ఉన్నాం. మా నిజాయతీని నిరూపించుకోవడానికి అవసరమైన సాక్ష్యాలన్నీ ఉన్నాయి. యువతకు ఉద్యోగాలు కల్పించి సమాజానికి మంచి చేయడమే. చంద్రబాబు తప్పా? 2.13 లక్షల మందికి శిక్షణ ఇచ్చి, 80వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా చేయడమే చేసిన నేరమా?

### దాదాపు అన్ని ప్రాంతీయ పార్టీలూ మద్దతిచ్చాయి

చంద్రబాబు తన రాజకీయ జీవితమంతా జాతీయ స్థాయిలో కూటముల ఏర్పాటులో మాస్టర్‌గా ఉన్నారు. ఇప్పుడు ఆయనకు మిత్రుడంటూ లేరు. మీరు ఈ కూటమిలో కానీ, ఆ కూటమిలో కానీ లేరు. ఇప్పుడు మీ 'మిత్రులెవ్వరు' అని అర్ణబ్ ప్రశ్నించారు. దీనికి లోకేశ్ బదులిస్తూ ఈరోజు దాదాపు అన్ని ప్రాంతీయ పార్టీల నేతలు చంద్రబాబుకు మద్దతు పలికారు. రజనీకాంత్, జోహూ సీఈఓ, శ్రీధర్ వెంబూ మద్దతు పలికారు. 42ఏళ్ల రాజకీయ జీవితంలో ఆయన నిర్మించుకుంటూ వచ్చిన వ్యక్తిత్వానికి ఇది అద్దం పడుతుంది అని చెప్పారు. ఈ కేసు విషయంపై జగన్‌తో ముఖాముఖి చర్చకు మీరు సిద్ధమేనా అని అడగ్గా అయన్ను పిలుచుకురండి. తప్పకుండా చర్చిద్దామని బదులిచ్చారు. జగన్‌కు వ్యతిరేకంగా ఉన్న ప్రతి అవినీతి ఆరోపణను నిరూపిస్తానని ధీమావ్యక్తం చేశారు.

### తెలివి తక్కువవాళ్లతో నేనెందుకు చర్చించాలి?

అలాంటప్పుడు వైకాపా నాయకులతో ఎందుకు చర్చించరు అని అర్ణబ్ అడగ్గా.. తెలివితక్కువ వాళ్ళతో నేనెందుకు చర్చించాలని లోకేశ్ ఎదురుప్రశ్న వేశారు. మీ చర్చలోనే చంద్రబాబుకు వ్యతిరేకంగా సాక్ష్యాలు ఏవని అడిగితే... ఇప్పుడే ఆయన్ను అరెస్టు చేశాం. విచారించి, సాక్ష్యాలు సంపాదిస్తామని చెప్పారు. అలాంటి తెలివితక్కువ వాళ్లతో చర్చించాల్సిన అవసరం ఉందా? ఆధారాలు చూపలేక ఆరోపణలు మాత్రమే చేస్తున్నారు. సీఐడీ చీఫ్ కూడా నాయుడిని అరెస్టు చేసిన తర్వాత ఇప్పుడు సాక్ష్యాలు సంపాదిస్తామని చెబుతుండటం మీరు చూశారు కదా?" అని ప్రశ్నించారు.

### జాతీయ మీడియా సంస్థలతో లోకేశ్ భేటీ

చంద్రబాబు విడుదలకు సంబంధించిన అంశంపై న్యాయవాదులతో చర్చించడంతో పాటు, తన తండ్రికి జరుగుతున్న అన్యాయాన్ని జాతీయ మీడియాకు చెప్పడానికి ఢిల్లీకొచ్చిన లోకేశ్ పలువురు న్యాయవాదులతో మాట్లాడారు. జాతీయ మీడియా సంస్థలకు వరుస ఇంటర్వ్యూలు ఇచ్చారు.

# ఏఏజీగా ఉండి జగన్ సేవకుడిని అని చెప్పుకోవడం దారుణం



## పొన్నవోలు సుధాకర్ రెడ్డిపై ఆనం ఫైర్

## న్యాయశాస్త్రం, చట్టాలకు విలువ ఇచ్చే మనిషి కాదని విమర్శ

నెల్లూరు: ఏపీ అడిషనల్ అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డిపై ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి జగన్ ద్వారా తాను పునర్జన్మ పొందానని సుధాకర్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఆయన న్యాయశాస్త్రం, చట్టాలకు విలువ ఇచ్చే వ్యక్తి కాదని విమర్శించారు. ప్రభుత్వ న్యాయవాదిగా ఉన్న సుధాకర్ రెడ్డి అయన విలువను అయనే దిగజార్చుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం నుంచి జీతభత్యాలు, వసతులు పొందుతూ... తాను జగన్ సేవకుడిని అని చెప్పుకోవడం దారుణమని అన్నారు.

తాను ఏఏజీ అని కాకుండా... వైసీపీ కార్యకర్తను అని ఆయన చెప్పుకోవడం బెటర్ అని వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యక్తుల వల్ల ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం పోతుందని అన్నారు. చంద్రబాబు అరెస్ట్ అయిన తర్వాత తన వక్తిగత సెక్యూరిటీని 8 మందికి పెంచుకున్నాడని మండిపడ్డారు.

# జగన్‌రెడ్డి పచ్చి అబద్ధాలకోరు...

## ఆయన నోటి నుంచి అసత్యాలు తప్ప నిజాలు రావన్న అచ్చెన్న

- ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు సంతకం పెట్టడం తప్పా?
- క్యాబినెట్ నిర్ణయాల అమలులో లోపాలకు ముఖ్యమంత్రి, మంత్రులు బాధ్యత వహిస్తారా?
- స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు వాస్తవాలపై లోకేష్ ఛాలెంజ్‌కు జగన్‌రెడ్డి సిద్ధమా?
- పొత్తు గురించి పవన్ మాట్లాడితే మీరెందుకు వణుకుతున్నారు
- చంద్రబాబుకి వస్తున్న మద్దతు చూసి వైకాపా నాయకులకు చెమటలు పడుతున్నాయి

అమరావతి: జగన్ మోహన్‌రెడ్డి పచ్చి అబద్ధాలకోరు.. ఒక ఫేక్ ముఖ్యమంత్రి.. ఆయన నోటి నుంచి అసత్యాలు తప్ప సత్యాలు రావని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. శనివారం నిడదవోలు సభలో కాపునేస్తం పథకానికి నిధులు విడుదల చేస్తూ జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అచ్చెన్న తీవ్రంగా స్పందించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శనివారం పత్రికా సమావేశం నిర్వహించి జగన్‌రెడ్డిని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు... జగన్‌రెడ్డికి రాజ్యాంగంపై, కోర్టులపై నమ్మకం లేదు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.40 వేల కోట్లు దోచుకున్న ఆర్థిక ఉగ్రవాది నేడు గురివింద గింజ మాదిరి అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదం. అవినీతికి పేటెంట్‌దారుడు జగన్‌రెడ్డే. షెల్ కంపెనీలు పెట్టి క్విడ్‌ప్రోకోను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి. సాక్షాత్తు సీబీఐ, ఈడీలే జగన్‌రెడ్డి అవినీతికి ఆధారాలు చూపాయి. అవినీతి మచ్చలేని నాయకుడు చంద్రబాబునాయుడుపై సిగ్గులేకుండా అక్రమ కేసుపెట్టి ఇంకా ప్రజల ముందుకు వచ్చి జగన్‌రెడ్డి మాట్లాడుతున్నాడు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుడికి వ్యతిరేకంగా ఒక్క ఆధారం చూపించగలిగే దమ్ము, ధైర్యం జగన్‌రెడ్డికి ఉన్నాయా? చంద్రబాబుకు, ఆయన కుటుంబ సభ్యులకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో ఒక్క రూపాయి అందినట్లు జగన్‌రెడ్డి నిరూపించగలడా?. సీమెన్స్ యాజమాన్యం వచ్చి ప్రాజెక్టు గురించి చంద్రబాబుతో చర్చిస్తే... సీమెన్స్‌కు సంబంధమే లేదని జగన్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. సీమెన్స్‌తో చేసుకున్న ఒప్పందం ఫేక్‌అని మాట్లాడుతున్న జగన్‌రెడ్డికి చదువొస్తే తాటికాయంత అక్షరాలతో సీమెన్స్ మేనేజింగ్ డైరెక్టర్, ఛీఫ్ ఫైనాన్షియల్ అఫీసర్ సంతకాలుచేసిన అగ్రిమెంట్ చదువుకోవాలి. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు నాయుడికి కోర్టులు క్లీన్ చిట్ ఇచ్చినా జగన్‌రెడ్డి ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తున్నాడని అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

### ముఖ్యమంత్రిగా చంద్రబాబు సంతకాలు పెట్టడం తప్పా?:

సీమెన్స్ ప్రాజెక్టుకు సంబంధించి నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 13 చోట్ల సంతకాలు పెట్టడం తప్పని వైకాపా నాయకులు మాట్లాడుతున్నారు. పరిపాలనా పరమైన విధాన నిర్ణయాలపై సంతకాలు పెట్టడం తప్పని ఏ రాజ్యాంగంలో ఉంది? క్యాబినెట్ మీటింగ్స్ సమయంలో ముఖ్యమంత్రి, మంత్రులు సమావేశం జరిగే గదిలోకి ప్రవేశించే ముందు రిజిస్టర్‌లో సంతకాలు పెట్టి లోపలికి వెళుతారు. ఆ రిజిస్టర్‌లో పెట్టిన సంతకం కూడా తప్పని మాట్లాడుతున్న జగన్‌రెడ్డికి పరిపాలనపై అవగాహన లేదని అర్థమౌతోంది. ముఖ్యమంత్రి సంతకాలు పెట్టడం సాధారణంగా జరిగే వ్యవహారం. జగన్‌రెడ్డి అవినీతి కేసుల సమయంలో ముఖ్యమంత్రికి ఏం సంబంధం అని మాట్లాడిన వైకాపా నాయకులు బొత్స సత్తిబాబు, ధర్మాన ప్రసాద్‌రావులు నేడు ముఖ్యమంత్రిగా అంతా చంద్రబాబే చేశాడని మాట్లాడటం నీచం. నోటికి ఏది వస్తే అది మాట్లాడటం వైకాపా నాయకుల నైజం. చంద్రబాబు నాయుడికి వచ్చిన సానుభూతిని, రాష్ట్ర ప్రజల స్పందనను చూసి వైకాపా నాయకులకు ఫ్యాంట్లు తడిసిపోతున్నాయి. అందుకే ప్రతిపక్ష నాయకులపై, పవన్ కళ్యాణ్‌పై దాడి చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు బతికే పరిస్థితులు లేవు. పవన్‌కళ్యాణ్ జైలుకు వెళ్లి చంద్రబాబునాయుడిని కలిసి రాష్ట్ర భవిష్యత్తు కోసం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే వైకాపా నాయకులు తట్టుకోలేకపోతున్నారు. ఓటమి భయం పట్టుకుని వైకాపా నాయకులకు వెన్నులో వణుకు పుట్టుకొస్తోంది. వైకాపా నాయకులు తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు వాస్తవాలను ప్రజల ముందుంచాలని వెబ్‌సైట్ తీసుకొచ్చిన దమ్మున్న పార్టీ తెలుగుదేశం. జగన్‌రెడ్డికి చదువొస్తే మేము ప్రారంభించిన వెబ్‌సైట్ ఓపెన్ చేసి డాక్యుమెంట్స్ చదువుకోవాలని అచ్చెన్నాయుడు హితవు పలికారు.

### లోకేష్ ఛాలెంజ్‌కు వైకాపా సిద్ధమా?

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ



నాయకుడు లోకేష్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుపై నేషనల్ మీడియాలో చేసిన ఛాలెంజ్‌ను స్వీకరించే దమ్ము, ధైర్యం వైకాపా అధినాయకత్వానికి ఉందా? వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి వ్యక్తిగత ప్రయోజనం కోసం లండన్ వెళ్లి వచ్చిన జగన్‌రెడ్డికి రాష్ట్ర యువత ఉపాధి కోసం పెట్టిన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుపై ఢిల్లీ వచ్చి జాతీయ మీడియాలో చర్చించే దమ్ము ఉందా? జగన్‌రెడ్డికి నచ్చిన జాతీయ టీవీ ఛానెల్‌లో డిబేట్‌కు రావాలని అచ్చెన్నాయుడు ఛాలెంజ్ చేశారు.

### విద్యార్థులు చంద్రబాబుకు మద్దతు ప్రకటిస్తే.. కాలేజీలకు సెలవులు ప్రకటిస్తావా జగన్‌రెడ్డీ?

జగన్‌రెడ్డి నిరంకుశ విధానాలకు ఎవరూ భయపడరు. జగన్ లాంటి నియంతలు ఎంతోమంది చరిత్రలో కలిసిపోయారు. బెంగళూరు, హైదరాబాద్‌లలో ఐటీ ఉద్యోగులు, ఐటీ విద్యార్థులు స్వచ్ఛంధంగా రోడ్లపైకి వచ్చి చంద్రబాబు అరెస్ట్‌ను ఖండించారు. లక్షలాదిమంది ఐటీ ప్రొఫెషనల్స్ చంద్రబాబునాయుడికి సంఘీభావం తెలియజేస్తున్నా జగన్‌రెడ్డికి సిగ్గురావడం లేదు. విజయవాడ నగరంలో మహిళలు బయటకొస్తే వారిపై అడ్డగోలుగా కేసులు పెట్టారు. చంద్రబాబు నాయుడి అరెస్టుకి వ్యతిరేకంగా కాలేజీ విద్యార్థులు నిరసన తెలిపితే కాలేజీ యాజమాన్యాల దగ్గరకు పోలీసులే వెళ్లి కాలేజీలకు సెలవులు ఇప్పించడం వైకాపా నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనమని అచ్చెన్నాయుడు విమర్శించారు.

### ఇడుపులపాయలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పెట్టిన సంగతి జగన్‌రెడ్డికి తెలుసా?

జగన్ మోహన్‌రెడ్డి ఇలాకా అయిన ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పెట్టిన సంగతి జగన్‌రెడ్డికి తెలుసా? జగన్‌రెడ్డికి తెలియకపోతే ఆయన వస్తే మేమే ఆయన్ను అక్కడకు తీసుకెళ్లి ఆ సెంటర్‌లో ఎంతమంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చింది, ఎంతమది విద్యార్థులకు ఉద్యోగాల వచ్చిందీ తెలియజేస్తాం. జగన్ మోహన్‌రెడ్డికి వచ్చే దమ్ము ఉందా అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

### క్యాబినెట్ నిర్ణయాల అమలుకు ముఖ్యమంత్రి, మంత్రులు బాధ్యత వహిస్తారా?

మంత్రులు, ముఖ్యమంత్రి క్యాబినెట్‌లో విధానపరమైన నిర్ణయాలు చేస్తారు. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత అధికారులది. అమలులో ఏదైనా తప్పు జరిగితే వాటిపై విచారణ జరగాలి. అంతేకానీ, ముఖ్యమంత్రిని బాధ్యుడిని చేయడం దుర్మార్గం. ఇప్పటికైనా జగన్‌రెడ్డి బుద్ధి తెచ్చుకుని చంద్రబాబు నాయుడిపై కేసు ఎత్తేస్తే గౌరవంగా ఉంటుంది. ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ.371 కోట్లు విడుదల చేస్తే...ఆ మొత్తమంతా అవినీతి జరిగిపోయిందని ముఖ్యమంత్రి మాట్లాడటం సబబా? రూ.55 కోట్లు సీమెన్స్‌కు చెల్లించారని, రూ.40 కోట్లు జీఎస్టీ కట్టారని, 40 సెంటర్లు ఉన్నాయని, లక్షలాదిమంది శిక్షణ పొంది వేలాదిగా ఉద్యోగాలు పొందారని వారే చెప్పారు. మరి రూ.371 కోట్లు అవినీతి జరిగితే...ఇవన్నీ ఎలా జరిగాయి? తనపై అవినీతి ఆరోపణలు వస్తే ఒక్క ప్రెస్‌మీట్ పెట్టి వాటికి సమాధానం చెప్పలేని వ్యక్తి జగన్ రెడ్డి. తెదేపాలా వాస్తవాలను బయటపెట్టే దమ్ము జగన్‌రెడ్డి లేదని అచ్చెన్నాయుడు అన్నారు.

### పొన్నవోలు అప్పుడలా... ఇప్పుడిలా..

గతంలో అవినీతి కేసుల్లో జగన్‌రెడ్డి జైలుకెళితే కేవలం అధికారులను కాకుండా కేవలం జగన్‌మోహన్‌రెడ్డినే అరెస్టు చేయడం ఘోరం, నేరం అని గగ్గోలు పెట్టి అరిచిన ప్రస్తుత ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఇప్పుడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. అప్పట్లో అధికారులను కూడా బాధ్యులను చేయాలని కింది స్థాయి కోర్టు నుంచి సుప్రీంకోర్టు దాక వెళ్లిన ఏఏజీ ఆ విషయం మర్చిపోయి ఇప్పుడు అధికారులకు బాధ్యత లేదంటూ మాట్లాడుతున్నారని అచ్చెన్నాయుడు తప్పుబట్టారు.

# అజేయ కల్లం పిటిషన్ విచారణార్హం కాదు

- హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన సీబీఐ
- కల్లం వాంగ్మూలం ఆడియో రికార్డింగ్‌ను కోర్టుకు సమర్పించిన వైనం

హైదరాబాద్: సీఎం జగన్ సలహాదారు అజేయ కల్లం పిటిషన్‌పై సీబీఐ కౌంటరు దాఖలు చేసింది. వివేకా కేసులో తన వాంగ్మూలం వక్రీకరించారని అజేయ కల్లం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జగన్‌ను భారతి మేడపైకి పిలిచి ఏదో చెప్పారని తాను చెప్పినట్టు సీబీఐ తప్పుగా చెప్పిందని అజేయ కల్లం పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సీబీఐ.. అజేయకల్లం విచారణ ఆడియో రికార్డింగ్ ను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించింది. ఆయన తీరుపై సీబీఐ అధికారులు అసహనం వ్యక్తం చేశారు. వాంగ్మూలం నమోదు వేళ అజేయకల్లం సీఎం ప్రధాన సలహాదారుగా ఉన్నారు. ఏపీ ప్రభుత్వంతో అనుబంధాన్ని అజేయకల్లం కూడా పిటిషన్‌లో అంగీకరించారు. ఈ కేసులో ఎవరి వల్లో ఆయన ప్రభావితమైనట్టు స్పష్టంగా కనిపిస్తోంది. పిటిషన్‌లో అజేయకల్లం పేర్కొన్న అంశాలు వాంగ్మూలం ఇచ్చాన తర్వాత వచ్చిన ఆలోచనలే. అందుకే వాంగ్మూలం వెనక్కి తీసుకుంటానంటున్నారు. తన వాంగ్మూలంతో కొందరిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ ఆరోపణలు ప్రేరేపితం, కల్పితం.




వివేకా హత్యకేసులో స్వేచ్ఛగా, పారదర్శకంగా దర్యాప్తు చేశాం. అజేయకల్లంతో పాటు పలువురు సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేశాం. వివేకా హత్యకేసులో అమాయకులను ఇరికించేందుకు ఎన్నడూ ప్రయత్నించలేదు. వివేకా హత్యకేసులో దర్యాప్తు ముగిసింది. అజేయకల్లం అంగీకారంతోనే ఆయన ఇంట్లోనే ఏప్రిల్ 24న వాంగ్మూలం నమోదు చేశాం. ఆయన్ను సాక్షిగా విచారణ జరిపాం. చట్టప్రకారం వాంగ్మూలం నమోదు చేసి చదివి వినిపించాం. ఆయన చెప్పిన ప్రతిఅక్షరం నమోదు చేశాం. అందువల్ల ఆయన పిటిషన్ విచారణార్హం కాదు" అని సీబీఐ కౌంటరు పిటిషన్ దాఖలు చేసింది.

### సీబీఐ ప్రతిష్ఠ, కేసు ప్రాసిక్యూషన్‌ను దెబ్బతీసే ప్రయత్నం...

వాంగ్మూలంలో వాస్తవాలు నమోదు చేసినట్టు అజేయకల్లం సంతృప్తి చెందారు. ఐఏఎస్‌గా రిటైరైన వ్యక్తికి సీఆర్‌పీసీ 161 వాంగ్మూలం ఉద్దేశమేంటో తెలుసు. దర్యాప్తు అధికారిపై ఆరోపణలు అబద్ధం. కేసు ప్రాసిక్యూషన్ దెబ్బతీసే దురుద్దేశంతోనే పిటిషన్ వేశారు. ఇతర సాక్షుల్లో అనుమానాలు రేకెత్తించేలా ప్రయత్నిస్తున్నారు. మాజీ సీనియర్ అధికారిగా దర్యాప్తు, న్యాయవ్యవస్థపై ఆయనకు విశ్వాసం ఉండాలి. న్యాయ ప్రక్రియకు ఆటంకం కలిగించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. మాజీ సీనియర్ అధికారి నుంచి ఇలాంటి ఆరోపణలు ఊహించలేదు. సీబీఐ ప్రతిష్ఠ, కేసు ప్రాసిక్యూషన్‌ను దెబ్బతీసేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. ట్రయల్ సమయంలో కోర్టులో అజేయకల్లం ఏం చెప్పాలనుకుంటే అది చెప్పొచ్చు. ట్రయల్‌కు ముందే ఇలాంటి ఆరోపణలతో పిటిషన్ వేసేందుకు ఇది తగిన సమయం కాదు. ట్రయల్ సమయంలో కల్లంను క్రాస్ ఎగ్జామిన్ చేయాల్సిన అవసరం ఉంది. ధిక్కార స్వభావానికి పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. తన వాంగ్మూలాన్ని కోర్టు రికార్డుల నుంచి తొలగించాలనడం ప్రాసిక్యూషన్‌ను పక్కదారి పట్టించడమే. విశ్రాంత సీనియర్ ఐఏఎస్ అధికారే వెనక్కి తగ్గితే మిగతా సామాన్య సాక్షుల పరిస్థితేంటి?. నిందితుల ప్రభావమున్న ప్రాంతానికి చెందిన సాధారణ సాక్షుల పరిస్థితి ఏమిటి? ట్రయల్‌కు ముందే రాజ్యాంగ కోర్టుల్లో సాక్షులు వెనక్కి తగ్గితే క్రిమినల్ జస్టిస్ సిస్టం అపహాస్యమవుతుంది అని సీబీఐ పిటిషన్‌లో పేర్కొంది.

# స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల సందర్శనకు వైసీపీ ప్రభుత్వం సిద్ధమా?

## - జగన్ ప్రభుత్వానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర యాదవ్ సవాల్

**- వాటిని చూడటానికి వెళ్తున్న వారిని ఎందుకు అడ్డుకుంటున్నారు**

**- సెంటర్లు నిర్వహిస్తున్న యూనివర్శిటీ, కాలేజీల నిర్వాహకులను ఎందుకు బెదిరిస్తున్నారు**

అమరావతి చైతన్యరథం: స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల సందర్శనకు వైసీపీ ప్రభుత్వం సిద్ధమేనా అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర యాదవ్ సవాల్ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి గత టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ కేంద్రాలు, 36 ట్రైనింగ్ డెవలప్‌మెంట్ సెంటర్లను సందర్శించడానికి వైసీపీ సిద్ధమా ప్రభుత్వ పెద్దలను రవిచంద్ర ప్రశ్నించారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొత్తం 42 స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల సందర్శనకు వైసీపీ మంత్రుల్ని, శాసనసభ్యుల్ని, సాక్షి మీడియాని, వైసీపీ అనుబంధ మీడియాని స్వాగతిస్తున్నామన్నారు. రండి కలిసి పర్యటిద్దాం. అక్కడ ఉన్న వాస్తవాలను తెలుసుకుందాం. కేంద్ర సంస్థ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సీఐటీడీ) నివేదికలో పేర్కొన్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు లేవంటున్నవారు ఢిల్లీకి వచ్చి నిర్ధారించుకోగలరా. మీ సలహాదారుడు అజయ్ కల్లం రెడ్డి, ప్రేమ్ చంద్రారెడ్డిలతో కలిసి అన్ని సెంటర్లు తిరుగుదాం.. రాగలరా అని సవాల్ విసురుతున్నాను. కేంద్రం సంస్థ నివేదికలో పేర్కొన్న సెంటర్లు లేనే లేవనడం విడ్డూరంగా ఉందని రవిచంద్ర అన్నారు. ఇంకా పలు వాస్తవాలను అవాస్తవాలని మాట్లాడుతున్న వారు కూడా మాతో రావాలి. ఢిల్లీకి వెళ్లి సీఐటీడీ దగ్గర వాస్తవాలు తేల్చుకుందాం. సెంటర్లన్నింటినీ మదింపు చేసి సీఐటీడీ ఇచ్చిన నివేదిక ప్రకారం సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పరికరాలు ఉన్నాయా లేదా అని నిర్ధారించుకుందాం. సీఐటీడీ సర్టిఫికెట్ ఇచ్చిందా లేదా అని కూడా నిర్ధారించుకుందాం. అప్పట్లో కీలకంగా వ్యవహరించిన అధికారులు అజయ్ జైన్, రావత్ లు కూడా రావాలని రవిచంద్ర అన్నారు.

### యువత జీవితాలను నాశనం చేస్తున్న జగన్ ప్రభుత్వం

ఈ ప్రపంచానికి రథసారథులైన యువత జీవితాలను ఈ ప్రభుత్వం బుగ్గిపాలు చేస్తోంది. ప్రతిభ ఉన్న యువత బతుకులను ఛిద్రం చేస్తున్నారు. ఈ ప్రపంచాన్ని ముందుకు తీసుకెళ్తున్న వారిని అడ్డుకుంటున్నారు. యువతకు బంగారు భవిష్యత్తును ఇవ్వాల్సిందిపోయి వారి అభివృద్ధికి నిరోధకులుగా మారారు. ఈ ప్రభుత్వం ఏపీలో స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా యువతకు అండగా నిలవాల్సింది పోయి గుదిబండగా మారింది. ముఖ్యమంత్రి జగన్ అండగా ఉండాల్సిందిపోయి వారి జీవితాలను సర్వనాశనం చేశారని రవిచంద్ర విమర్శించారు.

మేధావులు, పారిశ్రామికవేత్తలను కూడా ఈ ప్రభుత్వం తప్పుదారి పట్టించింది. చంద్రబాబును అక్రమ కేసుల్లో అరెస్టు చేయడం కరెక్టు కాదు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి జరిగిందని పదే పదే ప్రభుత్వం అసత్యపు ప్రచారం చేస్తోంది. స్కిల్ డెవలప్‌మెంట్‌కు నిధులు విడుదల కావడం అబద్ధమా? ఎక్సలెంట్ సెంటర్స్, ట్రైనింగ్ సెంటర్స్ 42ఉండటం అబద్ధమా? ఈ సెంటర్స్‌ని



సందర్శిస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారు. మీకు దమ్ము, ధైర్యం ఉంటే మీడియాతో సెంటర్స్‌కు వచ్చేందుకు సిద్ధమా? ఆ సెంటర్లలో పరికరాలు ఉన్నాయా లేదా అని చూడటానికి వెళ్లేవారిని ఎందుకు ఈ ప్రభుత్వం అడ్డుకుంటోంది. అసలు అక్కడ శిక్షణా కార్యక్రమాలే జరగనట్లు మాట్లాడుతోంది. అవినీతి అని నీతివంతులైన అధికారులను బెదిరిస్తున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు నిర్వహించే యూనివర్శిటీలను, కాలేజీలను బెదిరిస్తున్నారు. ఎమ్మెల్యే, మంత్రులు ఈ సెంటర్లు సందర్శించడానికి సిద్ధమా?. మీకు ఆ దమ్ముందా? 42 సెంటర్‌లకు సాఫ్ట్‌వేర్, హార్డ్ వేర్ పరికరాలు అందాయని సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. అప్పటి కమిషనర్ శ్రీకాంత్ స్వయంగా సర్టిఫికెట్లు ఇచ్చారు. నేడు పరికరాలు, డిజైన్‌టెక్ ఎక్కడా ఏమీ లేవని మాట్లాడుతున్నారు. అప్పుడు మానిటరింగ్ కమిటీలో ఉన్న అధికారులందరూ ఇప్పుడు మీ ప్రభుత్వంలోనే ఉన్నారు. వారిని ఎందుకు ప్రశ్నించడం లేదు? స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు పెట్టిన కీలక అధికారులు జగన్ ప్రభుత్వంలోనే ఉన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక డిజైన్ టెక్‌ని, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లపై ప్రశంసల వర్షం కురిపించారు. టీడీపీ 2017 నుంచి కూడా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్‌లను ఏర్పాటు చేసి బాగా నడిపింది. ప్రేమ్ చంద్రారెడ్డి, అజయ్ కల్లాం రెడ్డి కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సంప్రదింపులు జరిపారు. ట్రైనింగ్ ఇచ్చారు. 2లక్షల 77వేల మంది స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణకు దరఖాస్తు చేసుకోగా 2 లక్షల 13 వేల మందికి శిక్షణ ఇచ్చారు. 75 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. అవన్నీ ఎందుకు మీరు బయట పెట్టడం లేదు. స్కిల్ డెవలప్‌మెంట్ పథకం కింద మీరెంతమందికి శిక్షణ ఇచ్చారో, మేం ఎంతమందికి శిక్షణ ఇచ్చామో వాస్తవాలు బయట పెట్టాలి. 2019లో స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వ అవార్డు ఇస్తే తమ ప్రతిభేనని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రకటించుకున్నారు. సీఐడీ ఛీఫ్ సంజయ్ చిలక పలుకులు మానాలి. ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డికి సంజయ్ అసిస్టెంటా? అనే అనుమానం కలుగుతోంది. సీఐడీ ఛీఫ్ సంజయ్ బైబిల్ మీద విశ్వాసం ఉన్నవ్యక్తి ఎందుకు అబద్ధాలు ఆడుతున్నాడో అర్థం కావడంలేదు. ఎందుకిలా విష ప్రచారం చేస్తున్నాడో తెలియడంలేదు. బైబిల్‌లోని 9వ కమాండ్‌మెంట్ ఏం చెబుతోందో సంజయ్ ఒకసారి చదవాలి. ఎందుకు అబద్ధాలు చెబుతున్నారో తెలియాలి. సంజయ్ అధికారిగా తన పరిధిని అతిక్రమించారు. వైసీపీ నాయకులు అవినీతి జరగకపోయినా అవినీతి జరిగిందంటూ గగ్గోలు పెడుతున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్‌లో భాగమైన 36 ట్రైనింగ్ సెంటర్లు, 6 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ కేంద్రాల సందర్శనకు ప్రభుత్వాధికారులు రావాలని పిలుపునిస్తున్నాం. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం లేని అవినీతి గురించి ప్రచారం చేయడం, గందరగోళం సృష్టించడం మానాలి. భవిష్యత్తులో వీరికి ప్రజల చేతిలో ఇబ్బందులు తప్పవని రవిచంద్ర స్పష్టం చేశారు.

# 'స్కిల్' కేసు మొత్తం బూటకం: జీవీ రెడ్డి

**- ఒక్కొక్కసారి ఒక్కో కథ అల్లుతుంటారు**

**- అవి ప్రజలు నమ్మేట్టు ఉండవు**

**- షెల్ కంపెనీ ద్వారా చంద్రబాబుకు డబ్బులు ముట్టాయంటున్నారు.. సాక్ష్యాలు చూపగలరా?**

**- డబ్బులు ఏ రూపేణా ఎవరి పేరుతో వెళ్లాయో నిరూపించగలరా?**

అమరావతి చైతన్యరథం: అబద్ధాలతో అభివృద్ధి చంద్రుడిని జగన్ రెడ్డి అడ్డుకోలేడని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవి రెడ్డి స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసు మొత్తం బూటకమన్నారు. షెల్ కంపెనీ ద్వారా చంద్రబాబుకు డబ్బులు ముట్టాయంటున్నవారు.. కాగితపు సాక్ష్యాలు చూపగలరా అని ప్రశ్నించారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జీవీ రెడ్డి మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి జరిగిందని వైసీపీ ప్రభుత్వం బుకాయించడంలో అర్థం లేదన్నారు. వైసీపీ ఒక్కోసారి ఒక్కో కథ అల్లుతుంటారని విమర్శించారు. ఆనాడు కోడికత్తి డ్రామా వెనుక టీడీపీ ఉందని కట్టు కథ అల్లారు. వివేకానందరెడ్డి హత్య టీడీపీ చేయించిందని నారాసుర రక్త చరిత్ర అని పత్రికల్లో రాయించారు. అ తర్వాత కాదు..ఇంకొక..12మందికి సంబధాలు న్నాయన్నారు. వారి కథలు ప్రజలు నమ్మేటట్లు ఉండవు. చిన్న లొసుగుని పట్టుకొని బురదజల్లడం వైసీపీ ప్రభుత్వానికి మామూలే. చంద్రబాబు షెల్ కంపెనీ ద్వారా డబ్బులు తీసుకున్నాడని అబద్ధాలు సృష్టించారు. కోర్టులో ఒకరకంగా, ప్రజలకు ఒకరకంగా చెబుతున్నారు. రిమాండ్ రిపోర్టు ఇంట్లో కూర్చొని అస్పష్టంగా రాశారని అర్థమౌతోంది. ప్రజల్ని బురిడీ కొట్టించాలని చూస్తున్నారనే విషయం తేటతెల్లమవుతోంది. కోర్టులో ఒకరకంగా, ప్రజలకు ఒకరకంగా చెబుతున్నారు. 2009లో జగన్‌పై సీబీఐ కేసులు పెట్టాక 2012లో అరెస్టు చేసి ఛార్జ్ షీట్ ఫైల్ చేశారు. దాదాపు 3వేల పేజీల ఫైలుకు ఛార్జ్ షీట్ తయారు చేశారు. జగన్ పెట్టుబడి పెట్టిన సంస్థల పేర్లు, వివరాలు స్పష్టంగా పొందుపర్చారు. భారతీ సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, జగతి పబ్లికేషన్ ప్రైవేట్ లిమిటెడ్, ఇందిరా టెలివిజన్ ప్రైవేట్ లిమిటెడ్ ఇలా కంపెనీ పేరు, అడ్రస్, వాటిలో ఉన్న డైరెక్టర్లు ఎవరు అనేది స్పష్టంగా రాశారు. ఎవరికి ఎలా డబ్బులు



వచ్చాయో వివరంగా తెలియజేస్తే కదా తెలిసేది. మరోపక్క స్కిల్ డెవలప్ మెంట్ కేసు 2021 డిసెంబర్‌లో పెడితే 21 నెలలు ఇన్వెస్టిగేషన్ చేశారు. .84 కోట్ల మేర నిధులు మళ్లించిన షెల్ కంపెనీలంటూ ఏసీఐ, ఐటీ స్కిత్, ఈటీఏ, ఇన్ వెబ్, క్యాడమిక్, అదర్ కంపెనీస్ అన్నారు. వాటి పేర్లు పేర్కొనలేదు. ఆర్‌ఓసీ నెంబర్లు పేర్కొనలేదు, రిజిష్టర్ ఆఫీస్ అడ్రస్ లేదు, డైరెక్టర్ పేర్లు వివరించలేదు. వారి నోటికొచ్చిన పేర్లు రాశారు. నిరూపించే దమ్ము, ధైర్యం వైసీపీ ప్రభుత్వానికి లేదు. ఒక కంపెనీ ప్రైవేట్ అయినా పబ్లిక్ అయినా పూర్తి పేరు ఉంటుంది.. అదేమీ రాయలేదు. ప్రజల్ని బురడీ కొట్టించాలని చూస్తున్నారనే విషయం తేటతెల్లమ వుతోంది. రిమాండ్ రిపోర్టు ఇంటిలో కూర్చొని వేగ్‌గా రాసినట్లు చాలా స్పష్టంగా తెలుస్తోంది. గతంలో జగన్ రెడ్డి కేసులో ప్రభుత్వం నుంచి లబ్ధి పొందినవారి ద్వారా జగన్‌రెడ్డి ఆయనకు సంబంధించిన కంపెనీలలో పెట్టుబడి పెట్టించుకున్నారు. సీబీఐ చార్జిషీట్‌లో పేపర్ ట్రైల్, మనీ ట్రైల్ చూపించారు. ఇప్పుడు చంద్రబాబుపై అపవాదు వేసిన స్కిల్ డెవలప్ మెంట్ కేసులో పేపర్ ట్రైల్, మనీ ట్రైల్ ఏదీ? రిమాండ్ రిపోర్టులో పేర్లు పేర్కొనలేదు. షెల్ కంపెనీ డబ్బులిచ్చిందంటున్నారు, ఎక్కడ ఇచ్చింది?. ఎవరి పేరుతో వచ్చిందో చూపరేం. విచారణాధికారి ముఖాన విసిరి కొట్టాలనేలా రిమాండ్ రిపోర్టు ఉంది.న్యాయపరంగా ఆలోచిస్తే ఎఫ్.ఐ.ఆర్‌లో చంద్రబాబు పేరు లేదు. రిమాండ్ రిపోర్టులో సాక్ష్యాలు లేవు. బేసిక్ రిపోర్ట్స్ కూడా ఎస్టాబ్లిష్ చేయలేదు. సీమెన్స్ కంపెనీ ఫేక్ అనడంలో అర్థంలేదు. సీమెన్స్ కంపెనీ ఫేక్ కాదు. ఒరిజనల్ కంపెనీ. ఏపీఎస్ఎస్‌డీసీ.ఐఎన్ వెబ్‌సైట్‌లో ఎవరైనా ఓపెన్ చేసి చూసుకోవచ్చు. సీమెన్స్ మా పార్టనర్ అని ఈ ప్రభుత్వం క్లైమ్ చేసుకుంటోంది. మేం తయారు చేసిన వెబ్‌సైట్ లో మా ఫొటోలు తీసేసి వారి ఫొటోలు పెట్టుకుంటున్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో నారాసుర రక్త చరిత్ర అని ఎలా కట్టుకథ అల్లారో ఈ స్కిల్ డెవలప్ మెంట్‌లో కూడా అంతే కట్టు కథ అల్లారు. అదెంత నిజమో, స్కిల్ డెవలప్ మెంట్ కూడా అంతే నిజం. జగన్ ని జైల్లో పెట్టింది కాంగ్రెస్. అప్పుడు టీడీపీ రూలింగ్ లో కూడా లేదు. ఆ విషయం మీరు మరచిపోతే ఎలా? కాంగ్రెస్ ను ఎదురించడం చేతకాక మా మీద పడి ఏడుస్తున్నారు. జగన్ 16 నెలల్లో జైల్లో ఉన్నాడు కదా 16 రోజులైనా చంద్రబాబును జైల్లో ఉంచాలనే ఉద్దేశంతోనే జగన్ ఈ పన్నాగం పన్నాడు. ఎఫ్ఐఆర్‌లో పేరు కూడాలేని వ్యక్తిని, 73 సంవత్సరాల వయసు గల వ్యక్తిని అత్యంత దారుణంగా హింసించడం సబబుకాదు. చంద్రబాబుకు నోటీసు కూడా ఇవ్వకుండా తీసుకెళ్లారు. రిమాండ్ చేసేటప్పుడు ఎఫ్ఐఆర్ రిపోర్టులో పేరు పేర్కొనలేదు. అదర్స్‌లో చంద్రబాబు పేరు చేర్చారు. రిమాండ్ రిపోర్టులో వీరు చేస్తున్న ఆరోపణలు సరిగా ఉన్నాయా లేదా అని చూడాల్సింది న్యాయవిభాగం డ్యూటీ. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా టెర్రరిస్టులను అరెస్టు చేస్తారు. చంద్రబాబు గౌరవప్రదమైన వ్యక్తి. 14సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పాలించిన వ్యక్తి. మాజీ ముఖ్యమంత్రి. విదేశాలకు పారిపోతాడా? ఎన్ఎస్‌జీ రక్షణలో ఉన్న వ్యక్తి. ఎక్కడికన్నా వెళ్లాలన్నా సెంట్రల్ గవర్నమెంట్‌కు చెప్పాల్సిన వ్యక్తి. అలాంటి వ్యక్తిని ఇలా ఇబ్బందులు పెట్టారు. చంద్రబాబు ఎక్కడ లబ్ధి పొందారని అడిగితే దానికి సమాధానం చెప్పడంలేదు. ప్రాసిక్యూషన్ పూర్తి చేయలేదు. ఎవిడెన్స్ ఇవ్వలేదు. మీ మీద అభియోగం ఉంది. మీరు వివరణ ఇవ్వండని అడగాలి. నోటీసు పంపాలి. కాని చంద్రబాబు విషయంలో అవేమీ అడగలేదు. జగన్‌ని 2012లో అరెస్టు చేసేటప్పుడు డైరెక్టుగా వచ్చి తీసుకెళ్లలేదు. ఒకటికి ఐదు సార్లు నోటీసులిచ్చారు. పిలిచి ప్రతి డాక్యుమెంటును చూపారు. ఎక్కడ ఏ కేసులో ఆరోపణలు వచ్చాయో వివరించారు. చంద్రబాబు షెల్ కంపెనీ ద్వారా డబ్బులు పొందారని చెబుతున్నారు, ఆ డబ్బులు ఎవరికిచ్చారు, ఎలా ఇచ్చారు? ఏ రూపేణా ఇచ్చారో సాక్ష్యాధారాలతో రుజువు చేయగలరా అని వైసీపీ ప్రభుత్వాన్ని జీవీ రెడ్డి సవాల్ చేశారు.

# జగన్ రెడ్డి కక్షలకు కాలమే సమాధానం చెబుతుంది

## ఎంత వేధించినా పడిలేచిన కెరటంలా టీడీపీ గెలుపు తథ్యం

## నాలుగో రోజు 'బాబుతో నేను' దీక్షల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణుల హోరు






అమరావతి

చైతన్యరథం: జగన్ రెడ్డి నియంత పాలనను, కక్షా రాజకీయాలను కాలగర్భంలో కలిపేసే రోజు దగ్గర్లోనే ఉందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. స్కిల్ డెవలప్మెంట్ వ్యవహారంలో ఎలాంటి అక్రమాలు లేకపోయినా తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబుని ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. జగన్ రెడ్డి ఈ రోజు చేపట్టే ప్రతి చర్యకు కాలం ప్రతీకారం తీర్చుకోబోతోంది. జగన్ రెడ్డిని మించిన నియంతలు కాలగర్భంలో కలిసిపోయారని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ మేరకు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ.. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగో రోజు 'బాబుతో నేను' పేరుతో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. 42 సంవత్సరాలుగా రాజకీయాల్లో నీతి నిజాయితీతో గడిపిన చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టడం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం అన్నారు. జగన్ రెడ్డి కుట్రలన్నింటినీ చంద్రబాబు ఛేదించుకుంటూ కడిగిన ముత్యంలా బయటకు రాబోతున్నారని పేర్కొన్నారు.

ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు దేవాలయాల్లో ప్రత్యేక పూలు నిర్వహించారు. బుక్కపట్నం చౌడేశ్వరి అమ్మవారికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పొర్లు దండాలు చేశారు. ప్రకాశం జిల్లా చీరాలకు చెందిన తెలుగు మహిళ నేతలు తలపై పొంగళ్లు పెట్టుకుని వెళ్లి విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో, పేరాల శివాలయంలో, కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పొన్నూరు నియోజకవర్గంలోని పెదకాకాని శివాలయంలో పూజలు చేశారు. పలాస నియోజకవర్గంలో మహిళలు చేపట్టిన దీక్షను పోలీసులు భగ్నం చేశారు. తిరుపతిలోని పాలిటెక్నిక్ కాలేజీలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఇంఛార్జి సుగుణమ్మ సందర్శించారు. మంగళగిరి టీడీపీ నాయకులు కె.ఎల్.యూ యూనివర్సిటీలోని స్కిల్ డెవలప్‌మెంట్ సందర్శించారు. గూడూరు నియోజకవర్గం ఆదిశంకర కాలేజీలో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని ఇంఛార్జి సునీల్ కుమార్ పరిశీలించారు. గుంటూరు నగరంలో లాడ్జి సెంటర్ వరకు మహిళలు ర్యాలీ చేపట్టారు. మచిలీపట్నంలో మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. అనంతరం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కాగడాల ర్యాలీ చేపట్టారు.

ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతిరాజు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాలవ శ్రీనివాసులు, కిమిడి కళా వెంకట్రావు, నక్కా ఆనందబాబు, ఎండీ షరీఫ్, బొండా ఉమా, ఎన్.ఎండి ఫరూక్, రెడ్డెప్పగారి శ్రీనివాస్ రెడ్డి, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున, పల్లా శ్రీనివాస్, బుద్దా నాగజగదీష్, జ్యోతుల నవీన్, రెడ్డి అనంతకుమారి, కె.ఎస్ జవహర్, గన్ని వీరాంజనేయులు, కొనకళ్ళ నారాయణ, నెట్టెం రాఘురాం, తెనాలి శ్రావణ్ కుమార్, జీవి ఆంజనేయులు, గొల్లా నరసింహాయాదవ్, పులివర్తి నాని, మల్లెల లింగారెడ్డి, బికె పార్థసారథి, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, గణబాబు, వెగుళ్ళ జోగేశ్వరరావు, గోరింట్ల బుచ్చియ్య చౌదరి, నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు, గద్దె రామ్మోహన్ రావు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, డోలా బాలవీరంజనేయస్వామి, మాజీ మంత్రులు దేవినేని ఉమా, పరిటాల సునీత, పొంగురు నారాయణ, నియోజకవర్గ ఇన్‌చార్జులు, పరిశీలకులు, రాష్ట్ర మండల నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జులు పాల్గొన్నారు.


















# టీడీపీ విజయానికి అల్లా సహకరిస్తారు



**- కేంద్ర కార్యాలయంలో "దువా" కార్యక్రమంలో మత పెద్దలు**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర హితం కోసం టీడీపీ విజయానికి అల్లా తప్పక సహకరిస్తారని, అక్రమ కేసుల నుంచి త్వరిత గతిన చంద్రబాబు బయటపడతారని ముస్లిం మైనార్టీ సోదరులు విశ్వాసం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా పెదకాకాని దర్గాకు చెందిన పలువురు ముస్లిం పెద్దలు శుక్రవారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో దువా కార్యక్రమం నిర్వహించారు. ఈ దువా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, దూళిపాళ్ల నరేంద్ర కుమార్, రాష్ట్ర పార్టీ ఆహ్వాన కమిటీ సభ్యులు హాజీ షేక్ హసన్ భాష, గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పాల్గొన్నారు. దువా అనంతరం మత పెద్దలు మాట్లాడుతూ... ఒక నియంతపై పోరాటం కోసం తాము సైతం అంటూ ముస్లిం పెద్దలు ఇక్కడు వచ్చి "దువా" కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మీరావలి, షేక్ రుస్తుం బాబు, షేక్ అఫ్జల్, బాజీ మాస్టర్, రషీద్, సాదిక్ అలి, మధార్ వలి, షేక్ జీలాని, తాడివాక సుబ్బారావు, అస్గర్, కొండేపు శేఖర్ బాబు, బండ్లమూడి మధు, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతో సమన్వయానికి జనసేన కమిటీ

## అధ్యక్షుడిగా నాదెండ్ల మనోహర్‌ను ప్రకటించిన పవన్



మంగళగిరి చైతన్యరథం: వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో పొత్తు ఉంటుందని ప్రకటించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీతో సమన్వయం చేసుకునేందుకు పార్టీ తరపున ఒక కమిటీని ప్రకటించారు. జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ఈ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు స్పీకర్‌గా పనిచేసిన ఆయన అనుభవం ఇందుకు ఉపయోగపడుతుందన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన జనసేన విస్తృతస్థాయి సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. జనసేన పార్టీ ఇప్పటికీ ఎన్డీఏలో భాగస్వామిగానే ఉందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ప్రజలకు బలంగా చెప్పాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ శ్రేణులు ఎలాంటి భేషజాలకు పోవొద్దని సూచించారు. "ఒకరు ఎక్కువ కాదు.. మరొకరు తక్కువా కాదు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవడమే ముఖ్యం. పదేళ్ల నుంచి మీరు అండగా ఉన్నారు... కొంత మంది 2009 నుంచి ఎదురు చూస్తున్నారు... అది 2024లో సాధిద్దాం. వైకాపా నాయకులు ఎంత రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా ఎవరూ గొడవ పెట్టుకోవద్దు. వైకాపాను రాష్ట్రం నుంచి తరిమేసేందుకు ఇదే సరైన సమయం. 2084 ఎన్నికల తర్వాత అధికారంలో భాగస్వామ్యం తీసుకుంటాం. సమయం వచ్చినప్పుడు పవర్ షేరింగ్‌పై మాట్లాడుతాం. ఎన్నికల్లో గెలిచాక రాజు ఎవరో... మంత్రి ఎవరో తేలుతుంది. జనసేన అధికారంలోకి వచ్చిన రోజు నుంచి రాష్ట్ర దశ దిశ మారుస్తాం. కొందరు అధికారులు ఇకనైనా పద్ధతి మార్చుకుని త్వరలో రాబోయే తెదేపా, జనసేన... భాజపా ఆశీస్సులతో ఏర్పడబోయే ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులొచ్చాయి. రాష్ట్రానికి బలమైన భవిష్యత్ ఇవ్వబోతున్నాం" అని పవన్ కల్యాణ్ పార్టీ నేతలకు వివరించారు.

### సీఎంగా ఇష్టం వచ్చినట్లు చేస్తానంటే కుదరదు

సీఎంగా ఉంటే ఇష్టం వచ్చినట్లు చేస్తానంటే కుదరదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వచ్చాకే సంక్షేమ పథకాలు మొదలు కాలేదు. ఎన్నో దశాబ్దాలుగా పాలకులు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు.. జగన్ ఇప్పుడు రాజ్యాంగ విరుద్ధంగా పాలన చేస్తున్నారు. మీకు సిగ్గుందా... ఏమైనా దిగి వచ్చారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌కు వంత పాడే అధికారులు గుర్తు పెట్టుకోండి. పవన్ కళ్యాణ్ ఎంతటి పోరాటానికి అయినా సిద్ధం. నేను సంయమనం పాటిస్తా. అది చేతకానితనం అనుకోవద్దు. నేను ఉద్దేశపూర్వకంగా గొడవలు చేయను... మీరే రెచ్చ గొడుతున్నారు. ప్రతిపక్ష నేతలపై ఎన్ని కేసులు పెడతారు? కేసులు పెడితే భయపడతామా అని జగన్‌పై పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ధర్మాన్ని పాటించి ప్రేమగా వచ్చే వారే మంచి పాలన అందిస్తారని, సనాతన ధర్మం గురించి మాట్లాడితే ఇతర కులాలకు తాను వ్యతిరేకం కాదని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ సమావేశానికి పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, నియోజక వర్గాల ఇన్‌ఛార్జ్‌లు, వీర మహిళ సమన్వయకర్తలు, రాష్ట్ర అధికార ప్రతినిధులు, సంయుక్త కార్యదర్శులు హాజరయ్యారు.

# చంద్రబాబుకు మద్దతుగా.. ఓఆర్ఆర్‌పై భారీగా కార్ల ర్యాలీ



హైదరాబాద్: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ తెలంగాణలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. జగన్ సర్కార్ కుట్రపూరితంగానే చంద్రబాబును అరెస్టు చేసిందని ఆరోపిస్తూ ప్రజలు మండిపడుతున్నారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ఆర్ఆర్‌పై ఐటీ ఉద్యోగులు కార్ల ర్యాలీ చేపట్టారు. చంద్రబాబుకు మద్దతుగా సుమారు 10 వేల కార్లతో ర్యాలీ చేయాలని ఐటీ ఉద్యోగులు నిర్ణయించారు. శనివారం నానక్‌రామ్‌గూడ టోల్‌గేట్ నుంచి కార్ల ర్యాలీ ప్రారంభించారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. ఉద్యోగుల ఆందోళనతో ఓఆర్ఆర్‌పై పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. టోల్‌గేట్ వద్ద కార్ల తనిఖీలు నిర్వహించారు. కార్ల ర్యాలీకి అనుమతి లేదంటూ హైదరాబాద్–ముంబయి మార్గంలో ఎగ్జిట్ 3 వద్ద ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. కొన్ని కార్లను ఎగ్జిట్ 3 నుంచి బయటకు పంపేందుకు యత్నించారు. శాంతియుత ర్యాలీని ఎందుకు అడ్డుకుంటున్నారని ఐటీ ఉద్యోగుల వాగ్వాదానికి దిగారు. కాగా హైదరాబాద్ కూకట్ పల్లిలోని ప్రగతినగర్‌లో చంద్రబాబు అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. మిథిలానగర్ నుంచి అంబీర్ చెరువు వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. నందమూరి చైతన్య కృష్ణ ర్యాలీలో పాల్గొని.... నిరసన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో అరాచక పాలన అంతం కావాలని విమర్శించారు. చంద్రబాబు ఆరోగ్యంగా బయటికి వచ్చి, మళ్లీ అధికారం చేపట్టాలని ఆయన అభిమానులు ఆకాంక్షించారు. ఖమ్మంలోనూ నిరసనలు కొనసాగుతున్నాయి. ఎన్టీఆర్ భవన్ ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో టీడీపీ నాయకులు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ వారు చేశారు. చంద్రబాబు బెయిల్ పై బయటికి క్షేమంగా రావాలని ఆకాంక్షిస్తూ హనుమకొండ జిల్లా పరకాలలో శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయంలో తెలుగుదేశం నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కోదాడలో అఖిలపక్షం నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు. చంద్రబాబుపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ నిజామాబాద్ జిల్లా బోధన్ లో బాబు అభిమాన సంఘాలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బాబును అక్రమంగా అరెస్ట్ చేశారంటూ సుమారు ఐదు వందల ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ సీఎంనీ అరెస్ట్ చేయడం కుట్రపూరితమేనని ఆరోపించారు.



తన బంగారు భవిష్యత్తుకి బాటలు వేసే బాబు కోసం..
విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఓ చిన్నారి








బాబుకు కోసం నేను సైతం అంటూ సంతకం చేస్తున్న అభిమానులు



చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ... ప్రజాస్వామ్యాన్ని కాపాడమని రాష్ట్రపతిని, ప్రధానిని వేడుకుంటూ అనంతపూర్ అర్బన్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై సంతకం చేస్తున్న ప్రజలు

# ఏపిలో ప్రజాస్వామ్యమా? పోలీస్ స్వామ్యమా?

అత్యంత క్రూరుడు గా పేరు మోసిన గ్రీస్ రాజు డ్రాకోనియన్ ను మించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరాచక,అకృత్యాల పాలన సాగిస్తున్నారు. సిరాతో రాసే చట్టాలను రక్తంతో రాసి ప్రజలను హింసించిన నేర చరిత్ర డ్రాకోది. నేడు నవ్యాంధ్రలో జగన్ అంతకు మించిన నరహంతక పాలన సాగిస్తున్నారు.నేడు జగన్ పాలనలోఆంధ్రప్రదేశ్ లో, చట్టాలు. లా-అండ్ ఆర్డర్ పూర్తిగా విఫల మయ్యాయి. చట్టం, న్యాయం, ధర్మం, నైతికత, ప్రజాసామ్యం, రాజ్యాంగం, విలువలతో నాకు సంభంధం లేదు. నేను చేసిందే చట్టం,నేను చెప్పిందే న్యాయం, అన్న విధంగా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. మా నిర్ణయాలు కాదంటే సహించం, రాజ్యాంగం అయినా, ప్రజాస్వామ్యం అయినా, మీడియా అయినా, ప్రతిపక్షాలు అయినా, ప్రజలయినా మా వెనక నడవాల్సిందే. మాకునచ్చిన విధంగా వ్యవహరించక పోయినా, మాకు అనుకూలంగా తీర్పులు రాకపోయినా సహించేది లేదు అన్న విధంగా వ్యవహరిస్తూ అనేక చట్ట ఉల్లంఘనలకు పాల్పడింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. గతంలో రాజుల యుగమే మెరుగనే విధంగా జగన్ పాలన సాగుతుంది. ప్రజాస్వామ్యం అన్న పదం జగన్ నోటి వెంట తప్ప ఆచరణలో ఎక్కడా కనపడదు. రాజ్యంగ వ్యతిరేక, చట్ట వ్యతిరేక, ప్రజావ్యతిరేక నిర్ణయాలతో ప్రజాస్వామ్య వ్యవస్థకే పెనుప్రమాదం ముంచుకొచ్చింది. డ్రాగో రాజ్యాంగంలోని అరాచకత్వం, జగన్ రెడ్డి రాక్షస పర్వాలు కల గలిపి నవ్యాంధ్రను నరకానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చాయి. ఫాసిజం రాజ్యమేలుతుంది. డ్రాకోనియన్ రాజ్యాంగంతో నవ్యాంధ్రలో పెను ప్రమాదం ముంచుకొస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో పౌరజీవనం చీకట్లో మగ్గుతున్నది. మనది రాజ్యాంగ బద్ధ ప్రజాస్వామ్యమని చంకలు గుద్దుకోవడంతో అర్ధంలేదు. పౌరహక్కులకు రక్షణగా నిలవాల్సిన పోలీసులు అధికార పార్టీ నాయకులకు సేవకులుగా పనిచేస్తున్నారు. భిన్నత్వాన్ని సహించలేని క్రూరత్వంతో ప్రజలను, ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వ్యతిరేక స్వరాలు ఎక్కడా వినపడ కూడదనే విపరీత పోకడలతో పెట్రేగి పోతున్నారు. ప్రభుత్వాలపై అసంతృప్తిని వ్యక్తం చేయడం, ప్రజావ్యతిరేక విధానాలను తూర్పార బట్టడం పౌరహక్కుల్లో అంతర్భాగం. విమర్శించే వారికి ఇనుప సంకెళ్లు వేసి జైళ్లకు పంపుతున్నారు. అధికారానికి ముఠా రాజకీయం జోడించి పులివెందుల ప్యాక్షనిజాన్ని రాష్ట్ర వ్యాప్తం చేసి రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారు. జగన్ కక్ష రాజకీయం జడలు విప్పి నాట్యం చేస్తుంది. ఒక్క రూపాయి కూడా చంద్రబాబుకి అందినట్లు ఆధారం చూపకుండా సిఐడి పోలీసులు చంద్రబాబు హోదాకి, వయస్సుకి కనీస గౌరవం ఇవ్వకుండా అరెస్టు చేసి విధానం అప్రజాస్వామికం, చంద్రబాబును రక్షించేందుకు గజదొంగల ముఠా ప్రయత్నిస్తుందని ప్రపంచ గజ దొంగ జగన్ రెడ్డి అనడం సిగ్గుచేటు. కేవలం బెయిల్ పై బయట వుండి,విదేశాలకు వెళ్లాలంటే కోర్టు పర్మిషన్ తెచ్చుకొనే ప్రపంచ ఆర్థిక ఉగ్రవాది ఇతరులను గజదొంగలు అనడం బరితెగించడమే.

ప్రజాభ్యుదయానికి మేలు చెయ్యడానికి రాజ్యాంగ బద్ధంగా వున్న పాలనా యంత్రాంగాన్ని తన కక్ష సాధింపులకు రాళ్లెత్తే కూలీలుగా మార్చారు. జగన్ పాలనలో పోలీస్ స్టేషన్లు వైసీపి కార్యాలయాలుగా మారాయి. జగన్ పాలనలో హింస రాజ్యవిధానంగా మారింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు చట్టాన్ని తమచేతుల్లోకి తీసుకొని అక్రమంగా చంద్రబాబుని అరెస్టు చేసి హింసిస్తున్నారు. ఆర్థిక నేరస్థుడుగా అంతర్జాతీయంగా రాష్ట్రం పరువు తీసిన పెద్దమనిషి అందరిని అవినీతి పరులుగా చిత్రించాలని చూస్తున్నారు. పగ, ప్రతీకారంతో అణచివేతలు, కుట్రలు,అక్రమ కేసులు బనాయించడం చేతకానితం అవుతుంది. చేతకాని పాలనతో ఢిపెన్సులో పడి చంద్రబాబు అరెస్టుతో ఎపెన్సు ఆట ఆరంభించారు జగన్‌రెడ్డి. విశక్షణా రాహిత్యంతో ప్రజాస్వామ్య హక్కుల పీక నులిమివేస్తుంది జగన్ ప్రభుత్వం. ప్రశ్నించే గొంతులను ఎదో విధంగా నులిమి వెయ్యడమే ఎజెండాగా పెట్టుకొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవలందించి వారి అభిమానం పొందాల్సిన జగన్ రెడ్డి పగ, ప్రతీకారంతో, కక్ష సాధింపుతో,అధికార బలంతో చంద్రబాబును అరెస్టు చేసి తానూ బలపడాలి అనుకోవడం చేతకాని తనమే.దేశవ్యాప్తంగా అంబెడ్కర్ రాజ్యాంగం అమలు జరుగుతుంటే,ఆంధ్రప్రదేశ్ లో జగన్ రెడ్డి రాజ్యాంగం అమలు జరుగుతున్నది.చరిత్ర లో చాలా మంది నియంతలను చూసాం కానీ,జగన్ రెడ్డి రూపంలో సరికొత్త నియంతను చూస్తున్నాము. జగన్ తన చుట్టూ ఖాకీ కోట కట్టుకున్నారు.తనకు ఊడిగం చేస్తున్న పోలీసుల సాయంతో ప్రజాస్వామ్యంపై ఉక్కుపాదం మోపుతున్నారు. తనలోని అరాచకత్వాన్ని జగన్ విశృంఖలంగా ప్రదర్శిస్తున్నారు. ఏపీలో ప్రజాస్వామ్యం పోలీసు బూటుకాళ్ళ కింద నలిగిపోతుంది.బ్రిటీష్ కాలంలోనూ కనీ,విని ఎరుగనంతటి స్థాయిలో పోలీసుల దుర్మార్గాలు ఇప్పుడు పెచ్చరిల్లి పోతున్నాయి.ప్రజాస్వామ్యానికి శిలువ వేస్తున్న పాలన,రాక్షసులే నయం అనుకొనే పాలన సాగుతుంది,అశాంతి,అలజడులతో అట్టుడిగిపోతుంది ఆంధ్రప్రదేశ్. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తున్నవారు 21 వ శతాబ్దంలో వున్నామా ?అటవిక యుగంలో వున్నామా? కిరాతక పాలనలో వున్నామా? అని ప్రశ్నిస్తున్నారు. అక్రమ కేసులు, గృహనిర్బంధాలు, కక్ష సాధింపులతో జర్మనీలోనాజీల దురాగతాలను కళ్ళకు కడుతున్నది . ఇండియన్స్ ఫీనల్ కోడ్ (ఐపిసి)ని వైసిపి ఫీనల్ కోడ్ గా మార్చారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ప్రభుత్వం విధానాలపై ప్రశ్నించే,నిరసన తెలిపే హక్కు ఉంటుంది. ప్రశ్నించే,విమర్శించే వారిపై పోలీసులు కేసులు పెట్టి వేధించడం వంటి చర్యలతో రాజ్యాంగం ప్రసాదించిన హక్కును కాలరాశారు.ప్రశ్నిస్తే సంకెళు ,ఎదురు తిరిగితే జైళ్ళు అన్న విధంగా సాగుతుంది జగన్ పాలన.రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా జీవించే హక్కు వుంటుంది.ఆర్టికల్ 19(1) ప్రకారం ప్రాథమిక హక్కుగా ప్రసాదించిన భావప్రకటనా స్వేచ్ఛ పై ఉక్కు పాదం మోపారు.ప్రజాస్వామ్యంలో సుప్రీం అయిన ప్రజలు రాక్షస రాజకీయాలను సహించేది లేదని గట్టిగా వెలుగెత్తినంత వరకు ఇటువంటి అరాచకుల ఆటలు సాగుతూనే ఉంటాయి.

రాష్ట్రంలో ఎమెర్జెన్సీ విధించినట్లు, కర్ఫ్యూ అమలులో ఉన్నట్లు పోలీసులు వ్యవహరిస్తున్నారు. 144 సెక్షన్, 30యాక్టు అమలు చేస్తున్నారు. ప్రతిపక్షాల ప్రజా పోరాటాలను పోలీసులతో అణచి వెయ్యడం వంటివి అన్ని అప్రజాస్వామిక, నిరంకుశ విధానాలే. ప్రభుత్వం మద్దతుతోనే నిర్బంధం, అణచివేతలు, రౌడీయిజం తారాస్థాయికి చేరింది. ప్రజా ఉద్యమాలపై లెక్కలేనన్ని కేసులు బనాయించడం, ప్రజలకు రాజ్యాంగ బద్ధంగా కల్పించిన హక్కులను కాలరాయడం, శాంతియుత ప్రదర్శనలకు సభలకు అనుమతులు నిరాకరించడం, ముందస్తు అరెస్టులకు పాల్పడటం వంటి నిర్బంధాలతో పాలన సాగిస్తున్నారు. శాంతి యుత ప్రదర్శనలను పోలీసులు అణచివేస్తున్నారు. జగన్ పాలనలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం అనాధలుగా మారాయి.పోలీసు వ్యవస్థ మొత్తం జగన్ ప్రభుత్వానికి సరెండర్ అయింది. విజయవాడలో విద్యార్థులు సంఘవిద్రోహ శక్తులు కాదు. వందల మంది పోలీసులు మోహరించి విద్యార్థులు చంద్రబాబు అరెస్టుపై గొంతెత్తే హక్కులేదని జులుం ప్రదర్శించారు. అన్యాయంగా అరెస్టు చేసిన చంద్రబాబుకి మద్దతుగా విద్యార్థులు తలపెట్టిన శాంతియుత నిరసనపై పోలీసులు ఉక్కుపాదం మోపారు.కొందరి పోలీసుల తీరు చూసి యావద్దేశమే సిగ్గుపడుతుంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వారి చేతులే ప్రజాస్వామ్య పీక నులుము తున్నాయి. చట్టబద్ధంగా శాంతి భద్రతలు పరిరక్షణకు పాటు పడాల్సిన రక్షక భటులు రాజును మించిన రాజభక్తిని ప్రదర్శించడంలో రాటు తేలిపొయ్యారు. నేరగాళ్ల వర్గంగా పోలీస్ వ్యవస్థను కోర్టులు ఆ మధ్య తూర్పార బట్టాయి. శాంతియుత ప్రదర్శనలు ,నిరసనలు జరిపే ప్రాథమిక హక్కు రాజకీయ పార్టీలకు,ప్రజలకు ఉంది. హింసకు తావులేకుండా వారి హక్కును వినియోగించుకునే హక్కువుంది. నిరంకుశంగా వ్యవహరించి పౌరుల హక్కును కాల రాసేలా నాయకులను అక్రమ గృహ నిర్బంధాలతో శాంతియుత ప్రదర్శనలు అడ్డుకొని ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ, మానవీయ విలువలకు ప్రాధాన్యత లేకుండా చేశారు .శాంతి యుతంగా దీక్షలు, నిరసనలు చేస్తున్నా పోలీసులు అరెస్టులు చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో వున్నామా ?పోలీసు స్వామ్యంలో వున్నామా? రాష్ట్రంలో చట్ట బద్ధ పాలనకు సమాధి కట్టి పోలీస్ రాజ్యం స్థాపించారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ విధంగా నిరంకుశంగా ,అప్రజాస్వామిక రీతిలో పరిపాలించలేదు. పోలీసు వ్యవస్థ వ్యవహరిస్తున్నతీరుపై గతంలో హైకోర్టు తీవ్ర మైన వ్యాఖ్యలు చేసింది. ప్రజల హక్కులను,స్వేచ్ఛను కాపాడటానికి పోలీసులు వున్నారు తప్ప పొలిటికల్ బాస్ లు చెప్పినట్లు వ్యవహరించడానికి కాదని,పోలీసు అధికారులను నియంత్రించలేక పోతే డిజిపి రాజీనామా చేయాలని హైకోర్టు వ్యాఖ్యానించింది.రాష్ట్రంలో రూల్ అఫ్ లా అమలు అవుతుందా అని హైకోర్టు పదే,పదే ప్రశ్నించడం అంటే రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్తితి ఎంత దారుణంగా వుందో అర్థం అవుతుంది.అనేక ఉల్లంఘనలకు పాల్పడటమే కాకుండా అధికారాన్ని దుర్వినియోగం చేయడం అనేది చట్టం వ్యతిరేకం. ప్రజాస్వామ్యంలో పాటించవలసిన కనీస సూత్రాలను, రాజ్యాంగబద్ధ పాలనను విస్మరించించి నియంతలా తాను అనుకొన్నవన్నీ చెయ్యడమే కాకుండా అపురూపంగా చూసుకోవాల్సిన విలువలను, వ్యవస్థలను, పౌరహక్కులను, భావ ప్రకటనా స్వేచ్ఛను కాలరాసి రాష్ట్రంలో అరాచకానికి.అశాంతి కి తెరతీశారు కావునా వీటి పై రాష్ట్ర ప్రథమ పౌరుడుగా వున్న గవర్నర్ కలగ చేసుకొని ఈ అంశాలు అన్నింటిని రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లి ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యాన్ని ధ్వసం చేశారు. ప్రజలు కూడా నియంతలను ప్రతిఘటించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి.ఏది తప్పు, ఏది ఒప్పు, ఏది సత్యం, ఏది అసత్యం, ఏది న్యాయం, ఏది అన్యాయం వంటి అంశాలపై ప్రజలు, మేధావులు, ప్రజాస్వామ్య వాదులు ప్రశ్నించాలి.

## అమెరికాలో తెలుగు ప్రజల నిరసన

### బాబుకు మద్దతుగా రోడెక్కిన ప్రవాసాంధ్రులు



న్యూజెర్సీ (చైతన్యరథం): చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ అమెరికాలో తెలుగు ప్రజలు పెద్దఎత్తున రోడ్డెక్కి ఆందోళన చేశారు. న్యూజెర్సీలో చంద్రబాబుకు మద్దత్తుగా పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. తెలుగుదేశం- జనసేన జెండాలు చేతపట్టి అమెరికా వీధుల్లో నినదించారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు తీసుకొచ్చిన విద్యా ప్రమాణాల వల్లే తాము విదేశాల్లో స్థిరపడ్డామని ప్రవాసాంధ్రులు తేల్చిచెప్పారు. న్యాయం కావాలి - చంద్రబాబు విడుదల కావాలి అనే నినాదాలతో అమెరికా రోడ్లపై కదంతొక్కారు. చంద్రబాబు అరెస్టు అక్రమమంటూ అమెరికా వీధుల్లోహోరెత్తించారు. సైకో పోవాలి- సైకిల్ రావాలి అనే నినాదాలతో భారీ ర్యాలీ చేపట్టారు. ఏపీలో ప్రజాస్వామ్యా న్ని కాపాడాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చంద్రబాబు అరెస్టుపై గత ఎనిమిది రోజులుగా ఆంధ్రప్రదేశ్ అంతటా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలుర్త ఆందోళనలు చేస్తున్నారు. వీరికితోడు ఇతర దేశాల్లో కూడా చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ తెలుగు ప్రజలు నిరసనలు చేస్తున్నారు.

## బెంగళూరులో భారీ నిరసనలు



బెంగళూరు: తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేయడంపై ప్రవాసాంధ్ర ఐటీ ఉద్యోగులు కదం తొక్కారు. బెంగళూరు ఫ్రీడం పార్కులో శనివారం వేల సంఖ్యలో హాజరై చంద్రబాబునాయుడుకు సంఘీభావం ప్రకటించారు. బెంగళూరు టీడీపీ ఫోరం, టీడీపీ ఐటీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి నగరం నలుమూలల నుంచి ఐటీ ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బాబుతో నేను అనే ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు ఐటీ ఉద్యోగులు మాట్లాడుతూ అంధ్రప్రదేశ్‌లోనే కాకుండా దేశ వ్యాప్తంగా ఐటీ రంగానికి చంద్రబాబునాయుడు వెన్నుదన్నుగా నిలిచారని, అలాంటి నేతను అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడం దారుణమని ఆక్రోశం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందన్నారు. చంద్రబాబునాయుడు చూపిన చొరవ కారణంగానే ఈరోజు తాము ఐటీ రంగంలో నిలదొక్కుకోగలిగామని పేర్కొన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేకే ఏడు పదుల వయసు దాటిన అయనను మానసికంగా వేధిస్తున్నారని అ వేదన వ్యక్తం చేశారు. ప్రవాసాంధ్ర ఐటీ ఉద్యోగులతో పాటు కర్ణాటక, తమిళనాడు ఉద్యోగులు కూడా చంద్రబాబుకు సంఘీభావం ప్రకటించేందుకు తరలి వచ్చారు. ఈ సందర్భంగా బెంగళూరు టీడీపీ ఫోరం ప్రధాన కార్యదర్శి సోంపల్లి శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ ఐటీ అభివృద్ధికి చంద్రబాబు ఎంతగానో కృషి చేశారని, అందుకే అయనకు మద్దతుగా ఐటీ ఉద్యోగులు తరలి వచ్చారని తెలిపారు. అంధ్రప్రదేశ్‌లో వైసీపీ రాజ్యాంగం అమలవుతోందని, పోలీసులు అధికార పార్టీకి కొమ్ముకాస్తుండడం బాధాకరమని పేర్కొన్నారు. గుజరాత్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రా జెక్టు అమలులో ఎలాంటి సమస్యలు రాలేదని, మరి ఆంధ్రప్రదేశ్‌లోనే ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. పక్కా పథకం ప్రకారమే ఎలాంటి ఆధారాలు లేకుండా ఈ కేసులో బాబును ఇరికించారని అయన మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ నేత, విద్యాసంస్థల ప్రముఖుడు గురజాల జగన్‌మోహన్ మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు తర్వాత ప్రపంచ వ్యాప్తంగా కోట్లామంది ప్రజల రక్తం మరుగుతోందని తెలిపారు. అమెరికాలోని మొత్తం అన్ని రాష్ట్రాల్లోనూ చంద్రబాబుకు మద్దతుగా నిరసన ప్రదర్శనలు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే చంద్రబాబును జైల్లో పెట్టి వేధిస్తున్నారని అయన అగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ తక్షణం ఈ వ్యవహారంపై జోక్యం చేసుకోవాలని కోరారు. గ్రామ సీమల్లో సైతం ఐటీ ఉద్యోగులను తయారు చేసి యువత భవిష్యత్తును తీర్చిదిద్దిన చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. నిరసన కార్యక్రమానికి బెంగళూరు ఎలక్ట్రానిక్ సిటీ, మహదేవపుర, వైట్‌ఫీల్డ్ తదితర ప్రాంతాల నుంచి వేలాది మంది తరలివచ్చారు. చంద్రబాబును తక్షణం విడుదల చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. బెంగళూరు టీడీపీ ఫోరం నేతలు సోంపల్లి శ్రీకాంత్, కనకమేడల వీరాంజనేయులు, వంశీ మాన్య, పవన్ మోటుపల్లి, శివ, రవి, రాజు, బాలాజీ, నవీన్, పాండు, విజయ్‌తోపాటు తెలుగుదేశం నేతలు పత్తిపాటి అంజనేయులు, సందీప్ తదితరులు ప్రసంగించారు.

## చంద్రబాబుకు అంతా మంచి జరగాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన యనమల రామకృష్ణన్



తుని (చైతన్యరథం): జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్ట్ చేసిన కారణంగా తుని పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తుని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీగా వెళ్లి పాత బజారు వీధిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వారికీ ఆరోగ్యం బాగుండాలని, అంతా మంచి జరగాలని గోత్ర నామాలతో పూజలు చేసారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు యనమల శివరామకృష్ణన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోల్నాటి శేషగిరిరావు , మోతుకూరి వెంకటేష్, పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి మళ్ళ గణేష్, కాకినాడ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు కుక్కడపు బాలాజీ,తుని మండల టీడీపీ మాజీ ప్రెసిడెంట్ వంగలపూడి బుజ్జి, తుని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గాది వరహాలు బాబు, రాష్ట్ర ఎస్సి సెల్ అధికార ప్రతినిధి లంక సునీల్, తుని నియోజకవర్గ టీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అల్లు రాజు, పట్టణ, రూరల్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయం

- బాబుతో నేను కార్యక్రమంలో నసీర్ మొహమ్మద్



గుంటూరు (చైతన్యరథం) : టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ అరెస్టను ఖండిస్తూ... 4వరోజు గుంటూరు తూర్పు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ నసీర్ మొహమ్మద్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నెహ్రూ నగర్ మెయిన్ రోడ్ 1లైన్ వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. టీడీపీ నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, జనసేన నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా నసీర్ మొహమ్మద్ మాట్లాడుతూ... చంద్రబాబు చేసిన అభివృద్ధి, సంక్షేమం, మంచి పనులు వల్లే ఈ రోజు ప్రజలు స్వచ్ఛందంగా బయటకి వచ్చి మద్దతుగా నిరసన తెలపటానికి ముందుకు వస్తున్నారన అన్నారు. చంద్రబాబు నిత్యం ప్రజల్లో ఉంటూ బహిరంగ సభలు పెడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఎండగడుతుండటం, మరోవైపు నారా లోకేష్ పాదయాత్రకు ప్రజల నుంచి లభిస్తున్న ప్రజా మద్దతును చూసి తట్టుకోలేని జగన్ అండ్ కో తప్పుడు కేసుల చంద్రబాబును ఇరికించి జైలుకు పంపించారని అన్నారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ పక్క రాష్ట్రాలతోపాటు దేశ,విదేశాల్లోని తెలుగువారు నిరసన బాట పట్టారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చి టీడీపీతో కలిసి పనిచేయడం శుభపరిణామం అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడ ఖాయమని, సైకో పాలన పోయి సైకిల్ పాలన రావడం ఖాయమన్నారు. జనసేన నాయకులు నేరెళ్ల సురేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కాపాడుకోటానికి అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని, చంద్రబాబును లేని కేసులో అక్రమంగా ఇరికించారని అన్నారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితం 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా అనేక సేవలు అందించిన చంద్రబాబుపై కావాలనే అవినీతి మరకలు అంటిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసే పోటీ చేస్తాయని ప్రకటించగానే వైసీపీ నాయకులకు వెన్నులో వణు కు మొదలైందన్నారు. జగన్‌రెడ్డిని గద్దెదించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కార్యదర్శి గుడిపల్లి వాణి, బత్తినీ శంకర్, యర్రగొపు నాగేశ్వ రావు, గుడిపల్లి నవీన్, ముకుందరావు సొపాటి రత్నం, కే.ఎమ్ హుస్సేన్, బలరాం, వేములకొండ శ్రీను, టీ.రామకృష్ణ, దయారత్నం, జీ. లోకేశ్వరి, కందుకూరు కుమారి, ఉషారాణి జయమ్మ, ఎస్.కే మౌలాబీ, రావణ్, మని,రమేష్, సోమశేఖర్, టీడీపీ కార్పొరేటర్లు సమత తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ విజయాన్ని అడ్డుకోలేవ్.. జగన్ రెడ్డీ

- చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావాలంటూ నిమ్మకూరులో ప్రత్యేక పూజలు



పామర్రు (చైతన్యరథం): జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, తెలుగుదేశం పార్టీపై, చంద్రబాబు నాయుడుపై ఎన్ని రకాల నిందలు వేసినా గెలుపు తెలుగుదేశం పార్టీదే. న్యాయం ధర్మం అనేవి తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నాయని పామర్రు టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. చంద్రబాబు నాయుడుని అక్రమ కేసుల్లో అరెస్టు చేయడంతో ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుతూ పామర్రు నియోజకవర్గం నిమ్మకూరులో నిత్య పూజలు నిర్వహించారు. అందులో భాగంగా శనివారం చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. జగనాసురుడి పాలన నుండి రాష్ట్రానికి విముక్తి ప్రసాదించాల్సిందిగా ఆ దేవదేవుడిని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి జై చంద్ర ప్రసాద్, కుదరవల్లి నాగేశ్వరావు, జంపాన నాంచారయ్య, సురపనేని శేఖర్, అరిగెల బాలుడు, కనకమెడల వీర రాఘవయ్య, మచిలీపట్నం పార్లమెంట్ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వల్లూరుపల్లి గణేష్, నియోజకవర్గం తెలుగుయువత కెదరాసిపల్లి శ్రీనివాస్, పాగోలు నాగరాజు, దాడి పవన్, చాట్ల చిన్న రమేష్, కొడాలి నాని, పండు స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు క్షేమంగా ఉండాలని, త్వరగా విడుదల కావాలని ప్రత్యేక పూజలు

- చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ, ప్రపంచ వ్యాప్తంగా ఏకమవుతున్న తెలుగువాళ్లు
- కృతజ్ఞతతో ముందుకొచ్చిన హైదరాబాద్, బెంగుళూరుల్లో ఐటి ఉద్యోగులు
- చంద్రబాబు భద్రత పట్ల మాకు ఆందోళన
- విశాఖ ఉత్తర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం (చైతన్యరథం) : విశాఖ ఉత్తర నియోజకవర్గం మురళీ నగర్‌లో గల శ్రీ శ్రీ వైభవ్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చంద్రబాబు నాయుడు క్షేమంగా ఉండాలని త్వరలో విడుదల కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి, విశాఖపట్నం నియోజవర్గ శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన కార్యక్రమా ల్లో భాగంగా తన నివాసము నుంచి రిలే నిరాహార దీక్ష కార్యక్రమం, నియోజకవర్గ మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో నిరసన తెలియజేశారు. అనంతరం ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ.. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ ప్రపంచ వ్యాప్తంగా వున్న తెలుగువాళ్లు ఏకమవుతున్నారన్నారని గంటా శ్రీనివాసరావు అన్నారు. పరిపాలనా సంస్కరణలతో ప్రయోజనం పొందిన వారు వేలాదిగా ముందుకు వస్తున్నారు. హైదరాబాద్, బెంగుళూరుల్లో ఐటి ఉద్యోగులు కృతజ్ఞతతో ముందుకు వచ్చి మద్దతిస్తున్నారు. విదేశాలనుంచి కూడా చంద్రబాబుకు మద్దతు వస్తోందన్నారు. ఏదో ఒక రాజకీయ పార్టీ ప్రేరేపిస్తే రోడ్లపైకి వచ్చిన వారు కాదు. ఆర్థిక నేరగాడు ముఖ్యమంత్రి అయితే ఎలా వుంటుందో చూస్తూనే వున్నాము. 16 నెలలు జైల్లో వున్న జగన్ శాడిజంతో చంద్రబాబును కావాలనే జైలకు పంపారని ఆయన ఎద్దేవా చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కేసును తిరిగి పైకి తెచ్చి చంద్రబాబుపై కక్షసాధింపులకు పాల్పడ్డారు.

స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు తాను వెళ్లాలని చూస్తే అడ్డుకున్నారన్నారు. పవన్ కల్యాణ్ టీడీపీతో కలిసి పోటీ చేయడానికి ముందుకు రావడం మంచి పరిణామమని సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబు భద్రత పట్ల మాకు ఆందోళనతో వుందని, ఏ చిన్న ప్రమాదం జరిగినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. రజనీకాంత్ సంఘీభావం ప్రకటించారు. మద్దతుగా ప్రకటన చేశారు. చంద్రబాబు సచ్ఛీలత తనకు తెలుసని నిర్భయంగా తెలిపారు. తెలుగు సినిమా ఇండస్ట్రీ ప్రముఖులపట్ల జగన్ ఎలా వ్యవహరిస్తున్నారో చూస్తున్నాము. ప్రముఖ నటులు, డైరెక్టర్లు జగన్ వల్ల ఇబ్బందు లకు గురయ్యారు. బహుశా అందుకే భయపడి ముందుకు రావడం లేదనిపిస్తోందన్నారు. విశాఖలో తెలుగుశక్తి ఆధ్వర్యంలో ఆత్మగౌరవ సభ నిర్వహించాలని చూస్తున్నారు. కానీ పోలీసుల ఆంక్షలు ఎక్కువగా వున్న కారణంగా ఇంకా ఎప్పుడన్నదీ ఖరారు కాలేదని ఆయన అన్నారు.

# బాబుకు సంఘీభావంగా 116 టెంకాయలు సమర్పణ

- జైలు నుండి కడిగిన ముత్యంలా మా అధినేత వస్తాడు
- వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం
- టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి



వేంపల్లె (చైతన్యరథం) : టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు సంఘీభావంగా టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ డివి సుబ్బారెడ్డి అంజనేయ స్వామికి 116 టెంకాయలు సమర్పించారు. గురువారం స్థానిక శ్రీ అంజనేయ స్వామి ఆలయం వద్ద పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు పాల్గొని, 116 టెంకాయలు కొట్టారు. అనంతరం ఆ పార్టీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూ రాజకీయ కక్ష్య సాధింపు చర్యల్లో భాగంగా ఉద్దేశపూర్వకంగానే చంద్రబాబును అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని వైకాపా ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. జైలు నుండి కడిగిన ముత్యంలా రావాలని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ ఆంజనేయ స్వామిని వేడుకున్నామన్నారు. టిడిపికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి వైకాపా నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని, వచ్చే ఎన్నికల తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ రెడ్డి, జయచంద్రారెడ్డి, వీరభద్ర, ఆర్ వి రమేష్, రవికుమార్, మహమ్మద్, దక్కా రమేష్, రామగంగిరెడ్డి, చెంద్రాయుడు, శివ, నాగభూషణం, బాలకృష్ణారెడ్డి, శ్రీరామరెడ్డి, కృష్ణారెడ్డి, మల్లీ, మదక శ్రీను, పాపిరెడ్డి, వెంకటయ్య, ఈశ్వరయ్య తదితర టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# చంద్రబాబు తర్వగా విడుదల కావాలని ప్రత్యేక పూజలు

- వెంకటేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించిన నల్లమిల్లి



అనపర్తి (చైతన్యరథం) : నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంలో శ్రీదేవి,భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం పర్వదినం రోజున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని ఆకాంక్షిస్తూ, బలభద్రపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బలభద్రపురం గ్రామ,బిక్కవోలు మండల నాయకులు. ఈ కార్యక్రమంలో బలభద్రపురం గ్రామ, బిక్కవోలు మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# వైసీపీ నాయకుల అవినీతి కథ తేలుస్తాం..!

- సీఎం జగన్ చంద్రబాబు గురించి మాట్లాడితే జనం నుంచి స్పందనే లేదు
- ఆత్మకూరు నిరసనలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు



రాప్తాడు (చైతన్యరథం) : చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేయించిందే కాక వైసిపి నాయకులు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని.. టిడిపి అధికారంలోకి వచ్చాక వారి అవినీతి కథను కచ్చితంగా తేలుస్తామని.. తిన్న ప్రతి పైసా కక్కిస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాప్తాడు నియోజకవర్గంలో పలుచోట్ల జరిగిన నిరసన కార్యక్రమాలు. పూజల్లో మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు. అనంతపురం రూరల్ మండల నాయకుల అధ్వర్యంలో, చిన్నంపల్లి పంచాయతీ సజ్జల కాలువ బస్టాప్ దగ్గర ఉన్న సంతోష్ నగర్ కాలనీ సమీపంలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆకుపూజ నిర్వహించారు. చంద్రబాబు నాయుడు పేరు మీద అభిషేకం చేయించి, 101 కొబ్బరికాయలు కొట్టారు. అలాగే అత్మకూరు మండల కేంద్రంలో నిర్వ హించిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని అనంతరం నల్ల కండువాలు, రిబ్బన్లు, ధరించి టీడీపీ జెండాలు, ప్లకార్డు లతో ర్యాలీ నిర్వహించారు. టిడిపి నిరసనకు పలు పార్టీల నుంచి కూడా సంఘీభావం లభించింది.

ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ చంద్రబాబు ఎలాంటి తప్పు చేయకుం డానే ఆయనను జైలుకు పంపారని దీనికి వైసిపి నాయకులు తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. ఎక్కడో లండన్ లో కూర్చుని సీఎం జగన్ చెబితే సిఐడి నాయకులు అరెస్టులు చేశారని ఆమె ఆరోపించారు. చంద్రబాబుపై ఒక అవినీతి కేసు కూడా ఇంతవరకు నిలవలేదన్నారు. ఆయన మచ్చలేని నాయకుడు అన్నది కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కాకుండా దేశం మొత్తం తెలుసునన్నారు. చంద్రబాబు అరెస్టు తర్వాత దేశంలో ఎక్కడెక్కడ ఉన్న ఐటీ ఉద్యోగులు అరెస్టును ఖండిస్తున్నారన్నారు. అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా వైసిపి నాయకులు నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ నిర్వహించిన సభలో చంద్రబాబు గురించి మాట్లాడితే జనం అక్కడి నుంచి వెళ్లిపోయారని దీనినిబట్టీ ఆయన అరెస్టుపై ఎంత కోపంగా ఉన్నారో అర్థమవుతుంది అన్నారు. సీఎం జగన్ చంద్రబాబును అరెస్టు చేయించి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు.

## బాబుకి తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం

- కాగడాల ర్యాలీలో పాల్గొన్న కిమిడి కళా వెంకట్రావు

పాలకొండ (చైతన్యరథం): మండల కేంద్రంలో మాజీ మంత్రి ,పొలిట్ బ్యూరో సభ్యులు ఎచ్చర్ల నియోజక వర్గం ఇంచార్జ్ కిమిడి కళా వెంకట్రావు, పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ, బాబు కీ తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం అంటూ కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నెన అప్పలనాయుడు, మాజీ ఏఎంసి చైర్మన్ పొదిలాపు క్రిష్ణ మూర్తి నాయుడు,టౌన్ పార్టీ అధ్యక్షులు గంట సంతోష్, పాలకొండ మండల పార్టీ అధ్యక్షులు గండి రామినాయుడు, వీరఘట్టం మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్,భామిని మండల పార్టీ అధ్యక్షులు బోగాపురపు రవి నాయుడు,సీతంపేట అధ్యక్షులు సవర తోట ముఖలింగం, మేడబోయిన జగ దీశ్, మాజీ ఎంపీపీ భూపతి ఆనంద్, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జగన్ పాలనలో చీకట్లు అలుముకున్న,

# రాష్ట్రానికి చంద్రబాబుతోనే వెలుగు

- రావులపాలెంలో బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ కాగడాల ర్యాలీ
- రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారుసత్యానందరావు




రావులపాలెం (చైతన్యరథం) : నియంత, సైకో, పాలన చేతకాని దద్దమ్మ, కక్ష సాధింపులు మాత్రమే తెలిసిన ఈ పనికిమాలిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో చంద్రబాబు నాయుడు లాంటి మహోన్నత వ్యక్తి నీతికి నిలువుటద్దంగా నిలిచిన వ్యక్తిని అన్యాయంగా అక్రమంగా అర్ధరాత్రి సమయంలో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేసి విచారణ పేరుతో అనేక కిలోమీటర్లు తిప్పి రిమాండ్ కు పంపించడానికి ఖండిస్తున్నాం. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు జగన్మోహన్ రెడ్డి తన గొయ్యి తానే తీసుకుంటున్నాడు, చంద్రబాబు నాయుడు అరెస్టుతోనని అన్నారు. జగన్ అరాచక పాలనలో చీకట్లు అలుముకున్న రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు ద్వారానే వెలుగు వస్తుందని తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ రావులపాలెం సెంటర్ నందు సత్యానందరావు అద్వర్యంలో కగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అరాచక పాలనలో కక్ష సాధింపులే మిగిలాయని అన్నారు.అవినీతే జరగలేని స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబునాయుడు గారిని అరెస్టు చేసి సైకో ఆనందం పొందుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు విజనరీ వల్లే నేడు ఆయన అక్రమ అరెస్టులు నిరసిస్తూ దేశ వ్యాప్తంగానే కాకుండా విదేశాలలో సైతం రోడ్ల పైకి వస్తున్నారని తెలిపారు. అన్యాయం ముందు రాజ్యమేలినా అంతిమ విజయం న్యాయానిదేని అన్నారు. దేశ వ్యాప్తంగా మద్దతు కూడగట్టుకుంటున్న చంద్రబాబు నాయుడు నిజాయితీ పరుడుగా, కడిగిన ముత్యంలా త్వరలోనే బయటకు తిరిగి వస్తారని సత్యానందరావు తెలిపారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కాగడాల ర్యాలీ

- మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



అమలాపురం (చైతన్యరథం): చంద్ర బాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో అమలాపురం టౌన్ లో కాగడాల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా అమలాపురం అబ్జర్వర్ పెచ్చెట్టి బాబు పాల్గొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వైస్సార్సీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సైకో పోవాలి.....సైకిల్ రావాలి అని నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో అమలాపురం టౌన్ అధ్యక్షులు తిక్కరెడ్డి నేతజి, అల్లవరం మండల పార్టీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి పెచెట్టి చంద్రమౌళి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మట్ట మహాలక్ష్మి ప్రభాకర్,రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కర్రీ రామస్వామి,జిల్లా ఉపా అధ్యక్షులు బదుగు సత్యనారాయణ, రాష్ట్ర ఎస్సి సెల్ నాయకులు పొలమూరి ధర్మపాల్, బత్తుల సాయి, జిల్లా అధికార ప్రతినిధి నల్లా స్వామి, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి రైరం రాము,జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చీకట్ల నాని,జిల్లా అధికార ప్రతినిధి కాశీన జయనాథ్, రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ మాక్కిరెడ్డి పూర్ణిమ, అనురాజేశ్వరి,అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు వేగిరాజు వెంకటరాజు,అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గోలకోటి చిన్న,మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మి నారాయణ,మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరావు, మాజీ ఎంపీపీ ఏరుబండి వెంకటేశ్వరరావు,అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గెల్లా మీనా కుమారీ,అమలాపురం రూరల్ ఎస్సి సెల్ అధ్యక్షులు నామాడి తారక్, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి ఆవుపాటి గోపాల్,మండల ప్రధాన కార్యదర్శి మంద గెద్దయ్య,అశెట్టి ఆదిబాబు నార్గన శ్రీనివాస్, కాత్రు కృష్ణ, కడలి వెంకటేశ్వరరావు, పోతుల నాగరాజు,అయితా బత్తుల జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో భారీ కొవ్వొత్తుల ప్రదర్శన



- వీఆర్సీ నుంచి గాంధీబొమ్మ వరకు నిరసన ర్యాలీ
- జగన్ కి వ్యతిరేకంగా హోరెత్తిన నినాదాలు

నెల్లూరు (చైతన్యరథం): చంద్రబాబు అక్రమ అరెస్ట్ ని తీవ్రంగా ఖండిస్తూ... మాజీ మంత్రి, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిల ఆధ్వర్యంలో... నగరంలో భారీ కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనలో పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, చంద్ర బాబు అభిమానులు పాల్గొని... వీఆర్సీ సెంటర్ నుంచి గాంధీబొమ్మ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డికి, వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తిం చారు. చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేశారని ఆరోపిం చారు. తమ నాయకుడుకి రాష్ట్రమే కాదు .దేశ వ్యాప్తంగా ప్రజలం దరూ అండగా నిలుస్తున్నారన్నారు. త్వరలోనే తమ నాయకుడు విడుదల వుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ కరిముల్ల, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'బాబు కోసం నేను సైతం' సంతకాల కార్యక్రమం

- మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం) : నందిగామ పట్టణం రైతు పేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం నాడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రిలే నిరాహార దీక్షలలో పాల్గొన్న కంచికచర్ల మండలం వారికి స్థానిక తెదేపా నేతలతో కలిసి నిమ్మరసం అందజేసి దీక్ష విరమింప చేసిన మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య "బాబు కోసం నేను సైతం" సంతకాల కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. అనంతరం రాష్ట్ర టీడీపీ ఆదేశానుసారం కాగడాలు మరియు కొవ్వొత్తులతో రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి నందిగామ పట్టణ గాంధీ సెంటర్ వరకు శాంతియుతం గా ర్యాలీగా వెళ్లి నిరసన తెలియజేయడం జరిగినది.

## జగన్‌రెడ్డి సైకో వైఖరికి నిరసనగా కాగడాల ర్యాలీ

- నిడదవోలు టీడీపీ ఇంచార్జి బూరుగుపల్లి శేషా రావు



నిడదవోలు (చైతన్యరథం) : జాతీయ తెలుగు దేశం పార్టీ అద్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు, ముఖ్యమంత్రి సైకో వైఖరికి నిరసనగా శనివారం రాత్రి నిడదవోలు పట్టణం పాటిమీద నుండి నిడదవోలు పట్టణం కరెంటు సబ్ స్టేషన్ ఎదురుగా వున్న స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం వరకు సుమారు 2 కిలోమీటర్లు నల్ల రిబ్బనులు ధరించి కాగడాలతో ర్యాలీ నిడదవోలు తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వర రావు, నిడదవోలు మున్సిపల్ కౌన్సిలర్ కారింకి నాగేశ్వరరావు , మాజీ చైర్మన్ భూపతి రాజు రవివర్మ , నిడదవోలు మండల జనసేన నాయకులు పోలిశెట్టి వెంకట రత్నం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ మహిళ అధ్యక్షురాలు నల్లూరి పుష్పవతి, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి బుగ్గే శివ రామకృష్ణ శాస్త్రి, పెరవలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అతికాల రామకృష్ణమ్మ, నిడదవోలు నియోజవర్గంలోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, అభిమానులు మరియు జనసేన నాయకులు, కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గం... తలొగ్గం... బాబు వెంటే మేము...





గుడివాడలో వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో జరిగిన రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతున్న కొనకళ్ళ నారాయణరావు



బాబుతో నేను అంటూ రంపచోడవరం రాజవొమ్మంగి మండలంలో సంతకం చేస్తున్న ఓ పెద్దాయన



విజయవాడలో ఎమ్.ఎస్ బేగ్ ఆధ్వర్యంలో రిలే దీక్ష చేపట్టిన శ్రేణులు



మచిలీపట్నంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



నేను సైతం బాబు కోసం పేరుతో విద్యార్థుల ఆందోళన



బొండా ఉమా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



కామవరపుకోటలో ప్రత్యేక పూజలు



టెక్కలిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



ఇచ్ఛాపురంలో బెందాళం అశోక్ ఆధ్వర్యంలో పూజలు



పెడనలో కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో పూజలు



పెనుకొండలో శ్రేణుల ప్రత్యేక పూజలు



కోటబొమ్మాళిలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష



రాజోలులో గొల్లపల్లి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



శృంగవరపుకోటలో కోళ్ళ లలితా ఆధ్వర్యంలో పూజలు



కృష్ణా జిల్లా బాపులపాడు మండలంలో శ్రేణుల నిరసన

# తగ్గం... తలొగ్గం... బాబు వెంటే మేము...

చైతన్యరథం


ఆదోనిలో మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో శ్రేణుల ప్రత్యేక పూజలు


రామచంద్రాపురంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


పులివెందులలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న బీటెక్ రవి తదితరులు


కళ్యాణదుర్గంలో మాదినేని ఉమా ఆధ్వర్యంలో పూజలు


బద్వేలులో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


కొడూరులో శ్రేణుల ఆందోళన


ఉరవకొండలో శ్రేణుల ప్రత్యేక పూజలు


చంద్రగిరిలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


ప్రొద్దుటూరులో శ్రేణుల నిరసన ర్యాలీ


అమరావతిలోని శ్రీవారి ఆలయం ఎదుట ఆందోళన


శ్రీశైలంలో టీడీపీ శ్రేణుల నిరసన బైక్ ర్యాలీ


శ్రీశైలం మల్లన్న క్షేత్రంలో కొబ్బరికాయలు కొట్టి పూజలు


మదురవాడలోని ఆలయం ఎదుట కొబ్బరికాయలు కొడుతున్న చిత్రం


శింగనమలలో శ్రేణుల ఆందోళన


పెనమలూరులో బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో పూజలు

# తగ్గం... తలొగ్గం... బాబు వెంటే మేము...

చైతన్యరథం



ముమ్మడివరంలో శ్రేణుల ప్రత్యేక పూజలు



ఉదయగిరిలో శ్రేణుల ప్రత్యేక పూజలు



కాకినాడ రూరల్ ప్రాంతంలోని ఆలయంలో శ్రేణుల పూజలు



బనగానపల్లెలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



నూజవీడులో ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పూజలు



తంబళ్లపల్లెలో ప్రత్యేక పూజలు




కమలాపురంలో పుత్తానరసింహారెడ్డి ఆధ్వర్యంలో దీక్ష



ధర్మవరంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



ఉయ్యూరు రూరల్ మండలం కడవకల్లు గ్రామంలో



తిరువూరులో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నెట్టెం రఘురామ్



విజయవాడ రూరల్ లో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



వినుకొండలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జీవీ ఆంజనేయులు



మదనపల్లెలో శ్రేణుల నిరాహార దీక్ష



కొడుమూరులో పూజలు నిర్వహిస్తున్న శ్రేణులు




అమలాపురం, కొత్తపేటలో టీడీపీ శ్రేణుల ఆందోళన

# తగ్గం... తలొగ్గం... బాబు వెంటే మేము...




మండపేటలో శ్రేణుల ఆందోళన


పాతపట్నంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన కలమట వెంకట్రావు


మైలవరం జి.కొండూరులో రిలే నిరాహార దీక్షలో దారునాయక్


తణుకులో టీడీపీ శ్రేణులకు నిమ్మరసం ఇస్తున్న నేతలు


వేమూరులో  నక్కా ఆనందబాబు అడ్డుకుంటున్న పోలీసులు


పెద్దాపురంలో నిరసన ర్యాలీ


పొర్లుదండాలతో దేవుడ్ని వేడుకుంటున్న పల్లెరఘునాథ రెడ్డి


ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటున్న గిడ్డి ఈశ్వరీ


రాయచోటిలో సంతకాలు చేస్తున్న రమేశ్ రెడ్డి


పాణ్యంలో శ్రేణులతో కలిసి ఆందోళన వ్యక్తం చేస్తున్న గౌరుచరిత


జగ్గంపేటలో జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో


అనపర్తిలో మోకాళ్లపై నిరసన తెలుపుతున్న నల్లిమిల్లి


కొవ్వూరులో పూజలు చేపట్టిన టీడీపీ లీగల్ సెల్


వేంపల్లి గుడిలో టెంకాయలు కొడుతున్న శ్రేణులు


రాజా నగరంలో దీక్ష చేపట్టిన శ్రేణులు

# తగ్గం... తలొగ్గం... బాబు వెంటే మేము...





ఆలూరులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



రాజంపేటలో ఆందోళన వ్యక్తం చేస్తున్న చిత్రం



తునిలో టీడీపీ శ్రేణుల బైక్ ర్యాలీ



నిడదవోలులో బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో



పొన్నూరులో రిలే నిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులు



తాడికొండ నియోజకవర్గం ఫిరంగిపురంలో శ్రావణ్ కుమార్



కుప్పంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



హిందూపురంలో శ్రేణుల ఆందోళన



నగిరిలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



గంగాధర నెల్లూరులో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



మడకశిర ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటున్న శ్రేణులు



పూతలపట్టులో రిలే నిరాహార దీక్ష



జగ్గయ్యపేటలో టీడీపీ శ్రేణుల ఆందోళన




నరసరావుపేటలో బాబుకు అండగా మహిళల సంఘీభావం



దోన్ లో మహిళల రిలే నిరాహార దీక్ష

# భారత్-కెనడా వాణిజ్య ఒప్పందానికి బ్రేకులు..



ఢిల్లీ : భారత్, కెనడా మధ్య సంబంధాలు ఏమంత ఆశాజనకంగా ఉన్నట్టు కనిపించడం లేదు. ఇటీవల భారత్‌లో జరిగిన జీ20 సదస్సులోనూ ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో ఇతర దేశాధినేతలతో పాటు ప్రధాని మోదీతోనూ అంటీ ముట్టనట్టుగానే వ్యవహరించారు. ఇప్పుడేమో భారత్, కెనడా మధ్య వాణిజ్య ఒప్పందాలు వాయిదా పడ్డాయి. అక్టోబర్ నెలలో ఈ రెండు దేశాల మధ్య జరగాల్సిన ట్రేడ్ మిషన్‌ను వాయిదా వేస్తున్నట్లు కెనడా వాణిజ్య మంత్రి మేరీ ఎన్‌జీ ప్రతినిధి శాంతి కోసెంటినో స్పష్టం చేశారు. సరైన కారణం అయితే వాళ్లు వెల్లడించలేదు కానీ.. ఖలిస్తాన్ వేర్పాటువాద అంశమే ఈ రెండు దేశాల మధ్య చిచ్చు పెట్టినట్లు తెలుస్తోంది.

నిజానికి.. ఈ సంవత్సరంలోనే వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నట్టు భారత్, కెనడా దేశాలు ఈ ఏడాది ప్రారంభంలో తెలిపాయి. ఈ ఒప్పందం కెనడా ఇండో-పసిఫిక్ వ్యూహంతో ముడిపడి ఉందని, ఇది ఓ ఆదర్శ గమ్యస్థానంగా ఉంటుందని భారత్ వెల్లడించింది కూడా. తమ ఇరు దేశాలు వాణిజ్య సంబంధాలను విస్తరించడంలో, ప్రజల మధ్య సంబంధాలను పెంచుకోవడంలో పరస్పర ఆసక్తి కలిగి ఉన్నాయని కెనడా సైతం అప్పట్లో తెలిపింది. కానీ.. ఇప్పుడు అదే కెనడా దేశం ట్రేడ్ మిషన్‌ను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. భారతదేశం తర్వాత ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన కెనడాలో.. ఖలిస్తానీ కార్యకలాపాలు విస్తృతంగా పెరగడం వల్లే ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. జీ20 సదస్సు తర్వాత ఖలిస్తానీ సానుభూతిపరుల ఆగడాలు మరింత ఎక్కువయ్యాయి. దీంతో.. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలకు బ్రేక్ పడింది. ఈ నేపథ్యంలో భారత్ స్పందిస్తూ.. ఇరు దేశాల మధ్య రాజకీయ విభేదాలు పరిష్కారం అయ్యాక, వాణిజ్య ఒప్పందంపై చర్చలను పునఃప్రారంభిస్తామని స్పష్టం చేసింది. ఇది కేవలం తాత్కాలికమేనని పేర్కొంది. మరోవైపు.. కెనడాలో జీ20 సదస్సులో ఖలిస్తానీ సానుభూతిపరుల ఆందోళనలపై ప్రధాని మోదీ అభ్యంతరం వ్యక్తం చేశారు. భారత రాయబార కార్యాలయాలు, భారత దౌత్యవేత్తలపై దాడులు, భారతీయులను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతుండటంపై.. కెనడా ప్రధాని ట్రూడో ముందే మోదీ బలమైన సందేశాన్ని వ్యక్తపరిచారు. భారత్-కెనడా దౌత్య సంబంధాల పురోగతిలో పరస్పర గౌరవం, విశ్వాసం ముఖ్యమని అన్నారు. కెనడా ప్రధాని ట్రూడో కూడా ఖలిస్తానీ వేర్పాటువాదంపై పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. తమ దేశం హింసను అడ్డుకుంటుందని, కొద్దిమంది చర్యలు కెనడాకు ప్రాతినిధ్యం వహించవని తెలిపారు.

## కేరళను వణికిస్తున్న నిపా వైరస్

- శబరిమల యాత్రికులకు మార్గదర్శకాలు ఇవ్వాలన్న కోర్టు



తిరువనంతపురం: కేరళ రాష్ట్రంలో నిపా వైరస్ కలకలం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. నిపా వైరస్ కారణంగా ఇప్పటికే ఇద్దరు మృతి చెందారు. మరో నలుగురు నిపా వైరస్ బారిన పడి ఆస్పత్రుల్లో చికిత్స తీసుకుంటున్నారు. నిపా వ్యాప్తి కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. తాజాగా, హైకోర్టు ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది. నిపా వ్యాప్తి నేపథ్యంలో పవిత్ర పుణ్యక్షేత్రం శబరిమల యాత్రికులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వానికి కేరళ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. శబరిమల యాత్ర కోసం వచ్చే భక్తులకు అవసరమైన మార్గదర్శకాలను జారీ చేయాలని హైకోర్టు ఆదేశించింది.

ఈ విషయంపై ఆరోగ్యశాఖ కార్యదర్శితో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ట్రావెన్ కోర్ దేవస్వ బోర్డును కోర్టు కోరింది. కాగా, ప్రతీ మలయాళ నెలలో పూజల కోసం పాతానంతిట్ట జిల్లాలోని శబరిమల ఆలయం ఐదు రోజులపాటు తెరుచుకుంటుంది. ఈ నెల ఆదివారం నుంచి యాత్రికుల కోసం దేవాలయం తెరిచి ఉంటుంది. మరోవైపు, నిపా వైరస్ కేసులతో కేరళ ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించింది. నిపా వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉన్న కోజికోడ్ జిల్లాలో ఇప్పటికే ఆంక్షలు విధించినట్లు ప్రభుత్వం కోర్టుకు తెలిపింది.

కోజికోట్ జిల్లాలో నిపా ప్రభావిత ప్రాంతాలు, పంచాయతీలను కంటైన్మెంట్ జోన్లుగా ప్రకటించారు. అంతేగాక, జిల్లాలోని అన్ని విద్యా సంస్థలకు వారం రోజులపాటు సెలవు ప్రకటించారు. కేరళలో బయటపడిన నిపా వైరస్.. బంగ్లాదేశ్ వేరియంట్ అని.. దీని వ్యాప్తి తక్కువే అయినప్పటికీ.. మరణాల రేటు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని కేరళ ఆరోగ్యమంత్రి వీణా జార్జ్ తెలిపారు. అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉండేవారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాగా, ఇప్పటి వరకు నమోదైన కేసులన్నీ అటవీ ప్రాంతానికి 5 కిలో మీటర్ల దూరంలోనే ఉన్నాయి.

## ఒక్కో ఎలుకను పట్టడానికి రూ.41,000 నార్తర్న్ రైల్వే ఘనత!!



లక్నో : సహజంగా ఎలుకలను పట్టుకోవాలి అంటే ఎంత ఖర్చవుతుంది.. మహా అయితే వంద రూపాయలు ఖర్చు అవుతుంది. ఇంకా గొప్పగా ఖర్చు పెడితే రెండు మూడు వందల కంటే ఎక్కువ కాదు. కానీ రైల్వే శాఖలోని డివిజన్ ఎలుకలను పట్టుకోవడానికి అక్షరాల 69.5 లక్షలు ఖర్చు పెట్టిందంటే నమ్ముతారా? ఈ వార్త విని షాక్ అయిన వాళ్ళు ఈ డీటెయిల్స్ తెలుసుకోవాలంటే ఈ కథనాన్ని చదవాల్సిందే. నార్తర్న్ రైల్వే లక్నో డివిజన్ ఎలుకలను పట్టుకోవడంలో ఘనత సాధించింది. ఇక వారు సాధించిన ఘనత సమాచార హక్కు చట్టం కింద ఓ వ్యక్తి రైల్వే శాఖ ఎలుకలను పట్టుకోవడానికి ఎంత ఖర్చు చేస్తుందో లెక్క అడిగినప్పుడు తెలియజేసింది. నార్తర్న్ రైల్వే లక్నో డివిజన్ 2020 నుంచి 2022 వరకు ఎలుకలను పట్టుకోవడం కోసం ఏకంగా 69.5 లక్షల రూపాయలు ఖర్చు పెట్టింది. ఇంతకీ వారు ఎన్ని ఎలుకలు పట్టుకున్నారు అన్న లెక్క తెలిస్తే కచ్చితంగా అవాక్కవుతాం.

2020 నుండి 2022 వరకు వారు 168 ఎలుకలు పట్టుకున్నట్టు గణాంకాలలో వెల్లడించారు. నార్తన్ రైల్వే పరిధిలో ఢిల్లీ, అంబాల, లక్నో, ఫిరోజ్ పూర్, మొరాదాబాద్ డివిజన్లు ఉన్నాయి. చంద్రశేఖర్ గౌర్ అనే వ్యక్తి రైల్వే వ్యాప్తంగా సమాచారం కోరితే ఒక్క లక్నో డివిజన్ మాత్రమే స్పష్టమైన సమాచారం ఇచ్చింది. అయితే ఎలుకల కారణంగా ఎంత మేరకు నష్టం జరిగింది అన్నదానికి మాత్రం సమాధానం ఇవ్వలేదు. ఎలుకలను పట్టుకోవడం కోసం ఎంత ఖర్చు చేశారు అనేది మాత్రం లెక్క చెప్పింది. ఒక్కో ఎలుకకు ఏకంగా 41 వేల రూపాయలు ఖర్చు చేసి అందరికీ మైండ్ బ్లాక్ అయ్యేలా చేసింది. ఇక అంబాల డివిజన్ విషయానికి వస్తే 2020 ఏప్రిల్ నుండి 2023 మార్చి వరకు ఎలుకలు, చెదల నివారణకు 39.3 లక్షల రూపాయలు ఖర్చు చేసింది. ఏదిఏమైనా ఒక్కో ఎలుకను పట్టుకోవడానికి 41 వేల రూపాయలు ఖర్చు చేశారంటే మన రైల్వే అధికారుల పనితనం ఏ పాటిదో, చేతివాటం ఎంతటిదో ఇట్టే అర్థమవుతుంది.

## ఒకే ఆస్పత్రిలో 3 నెలల్లో 179 మంది చిన్నారులు మృతి



మహారాష్ట్ర : మహారాష్ట్రలోని నందూర్బర్ జిల్లా సివిల్ ఆస్పత్రిలో మూడు నెలల్లో 179 మంది చిన్నారులు మరణాలు నమోదుకావడం కలకలం రేగుతోంది. ప్రభుత్వ డేటా ప్రకారం.. జులైలో 75 మంది, ఆగస్టులో 86, సెప్టెంబరులో ఇప్పటి వరకూ 18 మరణాలు నమోదయ్యాయి. ఈ మరణాలకు పోషకాహారలోపమే ప్రధాన కారణంగా భావిస్తున్నారు. నందూర్బర్ జిల్లా మెడికల్ ఆఫీసర్ సావన్ కుమార్ మాట్లాడుతూ.. 'డేటాను పరిశీలిస్తే జులైలో 75, ఆగస్టులో 86, సెప్టెంబరులో 18 మంది చిన్నారులు చనిపోయారు.. ఈ మరణాలకు ప్రధాన కారణాలు బరువు తక్కువతో పుట్టడం, బర్త్ అసెక్సియా (ఊపిరితిత్తుల లోపం), సెప్సిస్, శ్వాసకోశ వ్యాధులు' అని తెలిపారు. మొత్తం మరణాల్లో అప్పుడే పుట్టిన శిశువు నుంచి నాలుగు వారాల్లోపువారు 71 శాతం ఉన్నారు.. నందూర్బర్ జిల్లాలోని రెండు తాలూకాల్లోనే కనీసం 60 శాతం మరణాలు నమోదయ్యాయి.. గ్రామాలకు ఏడాది మొత్తం కనెక్టివిటీ లేకపోవడం, రోడ్ల సమస్య, అంబులెన్స్ ఈ ప్రాంతాల్లోకి వెళ్లలేక పోవడమే మరణాలకు ప్రధాన కారణం. నెట్‌వర్క్ కనెక్టివిటీ సమస్య వల్ల రోగికి సంబంధించిన సమాచారం ఆలస్యంగా అందుతుంది.. రోగి ఆసుపత్రికి చేరుకోవడంలో జాప్యం జరుగుతోంది. చాలా మంది మహిళలకు రక్తహీనత ఉంటుంది.. దీని ఫలితంగా ప్రసవ సమయంలో సమస్యలు వస్తాయి' అని చీఫ్ మెడికల్ ఆఫీసర్ అన్నారు.

చీఫ్ మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ.. 'మరణాల సంఖ్యను తగ్గించడానికి మేము మిషన్ లక్ష్య పేరుతో 84 రోజుల కార్యాచరణ ప్రారంభించాం.. ఈ మిషన్‌లో భాగంగా ఏఎన్‌సీని 42 రోజులు, పీఎన్‌సీని 42 రోజుల పాటు ప్రతిరోజూ సందర్శించి పర్యవేక్షిస్తాం... ఈ కార్యాచరణతో మరణాల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తాం.. ఫలితాలు రెండు-మూడు నెలల్లో కనిపిస్తాయి' అని ఆయన వ్యాఖ్యానించారు.

## లిఫ్టు కూలిన ఘటనలో 8 కి చేరిన మరణాల సంఖ్య



నోయిడా: గ్రేటర్ నోయిడాలో నిర్మాణంలో ఉన్న భవనంలోని సర్వీస్ లిఫ్టు కూలిన ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఐదుగురిలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. దాంతో మొత్తం మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. ఆస్పత్రిలో ఉన్న మరో క్షతగాత్రుడి పరిస్థితి కూడా విషమంగా ఉన్నది. శుక్రవారం ఉదయం గ్రేటర్ నోయిడాలోని ఆమ్రపాలి డ్రీమ్ వ్యాలీ హౌసింగ్ సొసైటీలో నిర్మాణంలో ఉన్న భవనంలోని సర్వీస్ లిఫ్టు వైర్ తెగడంతో ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మరణించగా తీవ్రంగా గాయపడిన ఐదుగురిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. శనివారం ఉదయంకల్లా గాయపడిన వారిలో నలుగురు మృతిచెందారు. బిస్రఖ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌర్ సిటీలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## తమిళనాడులో మహిళలే అర్చకులు

- అన్ని కులాలవారికి ప్రభుత్వ పథకం



తమిళనాడు : దేవాలయాల్లో అర్చకులు, పూజారులు ఎక్కువగా మగవారే ఉంటారు. ఆడవారికి ఉండే నెలసరి సమస్యలు ఇతర కారణాలతో అర్చకత్వం వైపు వారిని సమాజం అడుగు వేయనివ్వలేదు. భగవంతుడికి సేవ చేయాలని ఉన్నా మగవారికి ప్రాధాన్యత ఎక్కువగా ఉండటంతో మహిళలు వెనకడుగేసారు. అయితే ఈ రంగంలో ఆడవారికి కూడా అవకాశం కల్పించింది తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం. దీనికి నాంది పలికింది కూడా డీఎంకే ప్రభుత్వమే. 2007లో అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి తొలిసారిగా ఓ మహిళను అర్చకురాలిగా నియమించగా.. ఇప్పటి ముఖ్యమంత్రి స్టాలిన్ మరో మహిళకు అవకాశం కల్పించారు. తాజాగా మరో ముగ్గురు మహిళలు అర్చకత్వాన్ని చేపట్టనున్నారు. మహిళలు అర్చకత్వంలోకి అడుగుపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేకమైన శిక్షణనిస్తోండటం విశేషం. తాజాగా అర్చకత్వం శిక్షణ పూర్తి చేసిన మహిళలు శిక్షణ తీసుకుని గుడిలోకి అర్చకులుగా అడుగుపెట్టబోతున్నారు. అన్ని కులాలవారు అర్చకులు కావొచ్చన్న పథకం కింద తమిళనాడులో ఈ ముగ్గురు మహిళలు అర్చక శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఇకపై వారంతా ఆలయాల్లో మూలమూర్తులకు పూజా కార్యక్రమాలు చేయనున్నారు. ఈ సందర్భంగా మహిళలు కూడా ఇక గర్భగుడిలోకి.. అంటూ ముఖ్యమంత్రి స్టాలిన్ సోషల్‌మీడియాలో గురువారం పోస్ట్ చేశారు. 'మహిళలు విమానం నడిపినా, అంతరిక్షానికి వెళ్లొచ్చినా వారు ప్రవేశించలేని ప్రదేశంగా ఆలయ గర్భగుడి ఉంది. ఇకపై ఆ పరిస్థితి మారనుంది' అని తెలిపారు.

# రష్యా పసిఫిక్ నౌకాదళాన్ని సందర్శించనున్నా కిమ్

ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ రష్యా యొక్క పసిఫిక్ నౌకాదళాన్ని కలవడానికి ఫార్ ఈస్టర్న్ పోర్ట్ సిటీ వ్లాడివోస్టాక్‌ను సందర్శించాలని భావిస్తున్నారు. రష్యాలో కిమ్ పర్యటన, బుధవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో జరిగిన శిఖరాగ్ర సమావేశం ద్వారా హైలైట్ చేయబడింది. రష్యా యొక్క Su-57 యుద్ధ విమానాలు తయారు చేయబడిన కర్మాగారాన్ని సందర్శించండి.

ఉత్తర కొరియా ఆయుధాలు ఉక్రెయిన్‌లో పుతిన్ యుద్ధానికి ఆజ్యం పోసే ఆయుధ కూటమి గురించి పాశ్చాత్య ఆందోళనలకు ఆజ్యం పోశాయి. రష్యా యొక్క ప్రధాన అంతరిక్ష నౌకలో పుతిన్‌తో సమావేశమైన తర్వాత ఉత్తర కొరియా నాయకుడు శుక్రవారం సుదూర తూర్పు నగరమైన కొమ్సోమోల్స్క్-అన్-అమురిల్‌కు వెళతారు, అక్కడ అతను అంతరిక్ష ఆధారిత నిఘా ఆస్తులు, క్షిపణి సాంకేతికతలను పొందే ప్రయత్నాలలో రష్యా సహాయం కోసం కిమ్ కోరికను వ్యక్తం చేశాడు.

1980లలో సోవియట్ యూనియన్ నుండి పంపబడిన యుద్ధ విమానాలపై ఆధారపడిన ఉత్తర కొరియా యొక్క వృద్ధాప్య వైమానిక దళాన్ని ఆధునీకరించే ప్రయత్నాలు దేశాల మధ్య సైనిక సహకారానికి కూడా అవకాశం ఉందని నిపుణులు తెలిపారు. వ్లాడివోస్టాక్‌లో రష్యా నౌకాదళ నౌకలను కలవాలని కిమ్ ప్లాన్ చేయడం, ఉక్రెయిన్‌పై అతని దండయాత్ర యుద్ధంగా మారడంతో పుతిన్ యొక్క క్షీణిస్తున్న నిల్వలను తిరిగి నింపడానికి ఆయుధాల



కోసం బదులుగా అతను రష్యా నుండి ఏమి కోరుకుంటున్నాడో దానికి మరొక సంకేతం కావచ్చు.

ఉత్తర కొరియా నుండి పెరుగుతున్న ముప్పును ఎదుర్కోవడానికి దక్షిణ కొరియాతో సంయుక్త సైనిక విన్యాసాలను విస్తరించడం, అమెరికా విస్తారమైన నౌకాదళ అస్తుల నుండి రక్షించడానికి తన నౌకాదళాన్ని బలోపేతం చేయవలసిన అవసరాన్ని కిమ్ నొక్కిచెప్పారు. బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గాములు, అణు చోదక జలాంతర్గాముల కోసం అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందడం, రష్యా, ఉత్తర కొరియాల మధ్య సంయుక్త నౌకాదళ విన్యాసాలను ప్రారంభించాలనే ఆశయంతో నౌకాదళ శక్తిపై కిమ్ దృష్టిని పెంచవచ్చని విశ్లేషకులు అంటున్నారు.

కిమ్‌తో శిఖరాగ్ర సమావేశం గురించి పుతిన్ శుక్రవారం బెలారసియన్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకోకు వివరించారు. సోచిలోని నల్ల సముద్రం రిసార్ట్‌లో వారి సమావేశంలో, లుకాషెంకో బెలారస్ రష్యా, ఉత్తర కొరియాతో త్రైపాక్షిక సహకారంలో చేరవచ్చని సూచించారు. రష్యా ఐక్యరాజ్యసమితి ఆంక్షలకు కట్టుబడి ఉంటుందని పుతిన్ శుక్రవారం పునరుద్ఘాటించారు, వీటిలో కొన్ని ఉత్తర కొరియా ఎటువంటి ఆయుధాలను ఎగుమతి లేదా దిగుమతి చేసుకోకుండా నిరోధించాయి. బుధవారం నాటి పుతిన్-కిమ్ భేటీ తర్వాత ద్వైపాక్షిక సైనిక సహకారంపై ఎలాంటి ఒప్పందాలు జరగలేదని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ తెలిపారు.

బలమైన అంతర్జాతీయ విమర్శలను నివారించడానికి ఉత్తర కొరియా, రష్యా ఆయుధ ఒప్పందాలను ప్రచారం చేసే అవకాశం లేదని నిపుణులు అంటున్నారు. రేపు పార్లమెంట్ ప్రత్యేక సమావేశానికి ముందు అఖిలపక్ష సమావేశంటీ 4 బిల్లులు పరిశీలనలో ఉన్నాయి. ఉత్తర కొరియా రష్యాకు మందుగుండు సామగ్రి, ఫిరంగి గుండ్లు, రాకెట్లను సరఫరా చేస్తుందని గత సంవత్సరం నుండి అమెరికా ఆరోపించింది. వీటిలో చాలా వరకు సోవియట్ కాలం నాటి ఆయుధాల ప్రతిరూపాలు కావచ్చు. రష్యాకు సరఫరా చేసిన ఉత్తర కొరియా ఆయుధాలను ఇప్పటికే ఉక్రెయిన్‌లో ఉపయోగించినట్లు దక్షిణ కొరియా అధికారులు తెలిపారు.

ఉత్తర కొరియా సంప్రదాయ ఆయుధాలకు బదులుగా రష్యా తన సున్నితమైన ఆయుధ సాంకేతికతను పంచుకోవడానికి ఎంత సుముఖంగా ఉందని కొందరు విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. అయితే క్షీణించిన నిల్వలను తిరిగి నింపడానికి రష్యా ఆసక్తిగా ఉన్నందున ఇప్పుడు దీనిని పరిగణించే అవకాశం ఉందని ఇతరులు అంటున్నారు. మిత్రదేశాల అణు రక్షణ వ్యూహాలపై చర్చించేందుకు సియోల్‌లో సమావేశం తర్వాత రష్యా, ఉత్తర కొరియా ఇటీవలి చర్యలను అమెరికా, దక్షిణ కొరియా అధికారులు ఖండించారు.

## విమానాశ్రయంలో ప్రయాణికుల డబ్బు, నగలు దోచుకుంటున్న సెక్యూరిటీ సిబ్బంది!



ఎయిర్‌పోర్ట్‌లో ఇద్దరు సెక్యూరిటీ అధికారులు ప్రయాణికుల బ్యాగుల్లోని నగదు, నగలను దోచుకుంటున్న వీడియో వైరల్‌గా మారింది. అమెరికాలోని మియామీ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. విమానాశ్రయంలో స్క్రీనింగ్ కోసం ఎక్స్‌రే యంత్రం కోసం వేచి ఉన్న ప్రయాణీకుల బ్యాగ్‌లలోని కరెన్సీ, నగదు, ఆభరణాలతో సహా విలువైన వస్తువులను క్రమపద్ధతిలో దొంగిలిస్తున్న ఇద్దరు అధికారులు నిఘా కెమెరాలో చిక్కుకున్నారు. మియామి విమానాశ్రయంలో ప్రయాణికుల వస్తువులను అధికారులు సోదాలు చేస్తున్నారు. జూన్ 29న పోస్ట్ చేసిన వీడియో ఫుటేజ్ ఇప్పుడు పబ్లిక్ డొమైన్‌కు చేరుకుంది. ఇద్దరు అధికారులు, 20 ఏళ్ల జాషువా గొంజాలెజ్ మరియు 33 ఏళ్ల లాపారియన్ విలియమ్స్ కొనసాగుతున్న ప్రతిష్టంభనలో పాల్గొన్నారు. జులైలో వీరిని అరెస్టు చేసి విచారణ అనంతరం ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ ఇద్దరు అధికారులు రోజుకు కనీసం 82 వేల భారతీయ రూపాయలు సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎక్స్‌రే తనిఖీకి ప్రయాణికుల బ్యాగులను పంపిస్తామనే సాకుతో కరెన్సీ నోట్లు, విలువైన వస్తువులను క్రమపద్ధతిలో దొంగిలిస్తున్నారు. మియామీ విమానాశ్రయం వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ కావడంతో, ప్రయాణికులు విమానాశ్రయం అక్రమాలు, ఆకతాయిల గురించి రకరకాల ఆరోపణలు చేస్తున్నారు.

## పాక్‌లో రికార్డు స్థాయిలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు

పాకిస్థాన్‌లో తాజాగా మళ్లీ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. పెరుగుతున్న ఆర్థిక సవాళ్ల మధ్య పాకిస్థాన్ శుక్రవారం పెట్రోల్, హైస్పీడ్ డీజిల్ ధరలను మరోసారి పెంచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రో ధరల పెరుగుతున్న ట్రెండ్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాక్ ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటనలో తెలిపింది. పెట్రోలు ధరలు లీటరుకు పాకిస్థాన్ రూపాయల్లో 26.02, హై-స్పీడ్ డీజిల్ లీటరుకు 17.34 పాక్ రూపాయల చొప్పున పెంచారు. ఈ పెంపు రెండు వారాల్లో రెండవ సారి పెరుగుదల. పాకిస్థాన్‌లో పెట్రోల్ ఇప్పుడు లీటరుకు 333.38 పాక్ రూపాయలకు విక్రయిస్తున్నారు. హై-స్పీడ్ డీజిల్ ధర లీటరుకు 329.18 రూపాయలకు పెరిగింది.

# ఏలియన్ల శవాలని చెప్పినోడు చేసిన నిర్వాకం ఇదీ!

విశ్వంలో మన భూగ్రహం మీద తప్ప మరే గ్రహాలపైనా జీవం ఆనవాళ్లు ఉన్నట్టు ఇంతవరకూ ఆధారాలు లభించలేదు. విశ్వంలో మనకు తెలిసింది గోరంత భాగం గురించే కాబట్టి మనకు తెలియని గ్రహగోళాల్లో జీవం ఉండొచ్చని భావిస్తుంటారు. అంగారకుడిపై చేపట్టిన పరిశోధనల్లో అక్కడ ఒకప్పుడు నీరు ఉండిందని చెప్పే ఆనవాళ్లు ఉండడంతో ప్రాణులు కూడా బతికి ఉండొచ్చని శాస్త్రవేత్తల అంచనా. మొత్తానికి ఇదంతా వేరే గ్రహాల వ్యవహారం. కానీ మన భూమ్మీదే గ్రహాంతర వాసులు తిరిగారని చెబుతున్న జైమే మెస్సాన్ అనే జర్నలిస్టు ఇటీవల తెరముందుకు తీసుకొచ్చిన 'ఏలియన్' శవాలు మళ్లీ చర్చకు దారి తీశాయి. గుర్తుతెలియని ఎగిరే పళ్లేల గురించి కూడా ఆరా తీసే



మెస్సాన్ మెక్సికో పార్లమెంటులో ప్రదర్శించిన రెండు 'ఏలియన్ మృతదేహాలు'పై శాస్త్ర వేత్తలు ఆరా తీస్తున్నారు. వీటి డీఎన్ఏలో మూడింట ఒక వంతు మనిషులది కాదని, అవి వెయ్యేళ్ల నాటివని మాసాన్ అంటున్నాడు. దక్షిణ అమెరికా ఖండంలోని పెరూ దేశంలోని కుస్కోలో 2017లో ఇవి దొరికాయంటున్నాడు.

అయితే మాసాన్ ఇలా చెప్పడం కొత్తేమీ కాదని కొందరు శాస్త్రవేత్తలు తోసిపుచ్చుతున్నారు. ఆ 'శవాల' గురించి నిజానిజాలు నిగ్గుదేల్చ డానికి అందరికీ అందుబాటులో ఉంచి పరీక్షలు జరపాల్సి ఉందని, అది చేయకుండా ఏదోదో చెప్పడం సరికాదని అంటున్నారు. మాసాన్ ఇదివరకు కూడా ఇలాగే చెప్పి బోల్తాకొట్టించిన వైనాన్ని గుర్తుచేస్తున్నారు. మైసాన్ 2015లోనూ ఓ శవాన్ని పట్టుకొచ్చి 'ఏలియన్' అన్నాడు. అది కూడా పెరూలోని నాజ్కాలో దొరికిందని, దాని ఆకారం, ధాతువులు మనుషులు కావని బుకాయించాడు. పరిశోధకులు దాన్ని పరీక్షించగా ఎప్పుడో చనిపోయిన మనిషిదే అని, ఓ చిన్నారిది అని తేలింది. మాసాన్ ఇప్పుడు పట్టుకొచ్చినవి కూడా అలాంటివే కావొచ్చని, అవి పిల్లల శవాలో లేకపోతే సిమెంటు గచ్చు బొమ్మలో కావొచ్చని అంటున్నారు. వాటిపై నాసా, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ వంటి విశ్వసనీయ సంస్థలు పరిశోధనలు చేస్తేనే నిజానిజాలు బయటపడతాయంటున్నారు.

# ఆ ప్రాంతం అంతా బురదమయం.. తవ్వేకొద్దీ శవాలు



లిబియాలో డేనియల్ తుపాను సృష్టించిన జలప్రళయంతో డెర్నా నగరం అంతా భయానక పరిస్థితులు నెలకొన్నాయి. నివాస ప్రాంతాలు, వీధుల్లో ఎటుచూసినా బురదమయంతో కనిపిస్తున్నాయి. వాటి కింద బయటపడుతున్నా శవాలు గుట్టలు, మరోవైపు సముద్ర జలాల నుంచి వందల కొద్దీ కొట్టుకొస్తున్నా మృతదేహాలు. ప్రస్తుతం గురువారం నాటికి ఈ నగరంలో 11,300 మంది మరణించినట్లు అధికారులు ప్రకటించారు. గల్లంతైన వారిలో 10,100 మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదని తెలిపారు. వారంతా మరణించి ఉండొచ్చన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కొట్టుకుపోయిన పొరుగు ప్రాంతాల సంఖ్యను బట్టి ఈ సంఖ్య 20,000కి చేరుకోవచ్చని డెర్నా మేయర్, అబ్దెల్-మోనిమ్ అల్-గైతీ చెప్పారు. ఈ నేపథ్యంలో మృతదేహాలు, గల్లంతైనవారి కోసం అన్వేషించేందుకు వీలుగా అధికారులు శుక్రవారం డెర్నా నగరాన్ని మూసివేశారు. ప్రజలను బయటకు తరలించి సహాయక బృందాలు బురద మేటలను త్వరిత గతిన తొలగించేందుకు ఏర్పాట్లు చేశారు. దీంతో పాటు ధ్వంసమైన ఇళ్ల కింద చిక్కుకుపోయిన వారి కోసం గాలింపును ముమ్మరం చేశారు. వరదలు ఆదివారం రాత్రి డెర్నాలోని మొత్తం కుటుంబాలను తుడిచిపెట్టాయి. దీర్ఘకాలంగా పాలిస్తున్న నియంత ముఅమ్మర్ గడ్డాఫీని పడగొట్టిన 2011 తిరుగుబాటు నుంచి వివాదంలో చిక్కుకున్న చమురు సంపన్న దేశంలో దుర్భరత్వం కొనసాగుతోంది. "సెకన్లలో నీటి మట్టం అకస్మాత్తుగా పెరిగింది" అని గాయపడిన ప్రాణాలతో బయటపడిన ఒక



వ్యక్తి వివరించాడు. అతను తన తల్లితో పాటు అర్ధరాత్రి నీటిలో కొట్టుకుపోయాడని చెప్పాడు. చివరికి ఓ చెట్టు పట్టుకుని బయటపడ్డామని వివరించాడు. డెర్నాలో మరణించిన వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉందని అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రతినిధి తారిఖ్ అల్-ఖరాజ్ తెలిపారు. "విపత్తు చాలా పెద్దదని, చాలా ప్రాంతాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. చాలా మృతదేహాలు ఇప్పటికీ శిథిలాల కింద ఉన్నాయి. మరికొన్ని సముద్రంలో కొట్టుకుపోయాయని తెలిపారు.


ఒక్క పోస్ట్ కార్డుతో జైల్లో ఉన్న చంద్రబాబు గారికి
మీ మద్దతు తెలపండి
"బాబుతో నేను" అని
చంద్రబాబుగారికి
చెప్పండి
బాబుతో
నేను
POST CARD
50
పిన PIN 5 3 3 1 0 1
Do not write or print below this line
మీ పోస్ట్ కార్డును పంపాల్సిన చిరునామా :
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
స్నేహ బ్లాక్, సెంట్రల్ జైలు రాజమహేంద్రవరం
తూర్పుగోదావరి జిల్లా. పిన్ కోడ్ : 533101
CENTRAL PRISON